ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు
సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

సంపుటి-1 | సంచిక - 141 | గురువారం 19 ఫిబ్రవరి 2026 | పేజీలు -8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



## విశాఖతీరంలో నౌకాదళ వైభవం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ ..
- గార్డ్ ఆఫ్ ఆనర్‌తో రాష్ట్రపతికి స్వాగతం..
- సముద్రతీరంలో అద్భుత నౌకాదళ విన్యాసాలు..
- అధ్యక్ష నౌకపై నుంచి సమీక్షించిన రాష్ట్రపతి..
- సముద్ర భద్రతపై రాష్ట్రపతి కీలక సందేశం..
- తీర ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు..
- అంతర్జాతీయ దృష్టిని విశాఖ ఆకర్షించిన ఘట్టం..

**విశాఖపట్నం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

విశాఖపట్నం తీరంలో బుధవారం భారత నౌకాదళ వైభవం కళకళలాడింది. దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. భారత సాయుధ దళాల సర్వసర్వాధికారి హోదాలో రాష్ట్రపతి సమీక్ష స్వీకరించడం వేడుకకు మరింత ప్రాధాన్యతను తెచ్చింది.కార్యక్రమ ప్రారంభంలో రాష్ట్రపతికి గార్డ్ ఆఫ్ ఆనర్ అందజేశారు. అనంతరం అధ్యక్ష నౌకపై నుంచి సముద్రంలో వరుసగా నిలిచిన యుద్ధ నౌకలను ఆమె పరిశీలించారు. భారత నౌకాదళానికి చెందిన ఆధునిక విధ్వంసక నౌకలు, జలాంతర్గాములు, తీర రక్షక దళ నౌకలు గౌరవ వందనం సమర్పించాయి. విదేశీ నౌకాదళాలకు చెందిన యుద్ధ నౌకలు సైతం సమీక్షలో పాల్గొని స్నేహబంధాన్ని చాటాయి.సుమారు డెబ్బైకి పైగా యుద్ధ నౌకలు ఒకే సరళిలో నిలిచి రాష్ట్రపతికి వందనం ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సముద్ర గగనతలంలో యుద్ధ విమానాల విన్యాసాలు, కమాండో దళాల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తీరప్రాంతమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టగా వేలాది మంది ప్రజలు ఈ అపూర్వ దృశ్యాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ భారత నౌకాదళం దేశ సముద్ర సరిహద్దుల రక్షణలో అప్రమత్తంగా పనిచేస్తోందని కొనియాడారు. సముద్ర మార్గాలు దేశ ఆర్థికాభివృద్ధికి ప్రాణాధారమని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల మధ్య పరస్పర గౌరవం, నమ్మకం, సహకారం పెరగాలని ఆమె పిలుపునిచ్చారు. సముద్ర భద్రత ప్రపంచ స్థాయి బాధ్యత అని స్పష్టం చేశారు. ఇండో, పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి భారత్ కట్టుబడి ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప 2లో



## హెరిటేజ్‌తో చీకటి ఒప్పందం

- ఇందాపూర్ డెయిరీపై వైసీపీ సభ్యుల ఆందోళన.. కొవ్వు లేదని తేల్చిన సిబిఐ..
- ప్రసాదంపై అసత్య ప్రచారం.. వాస్తవాలు తేల్చేందుకు చర్చకు డిమాండ్...
- బడ్జెట్ డొల్లగా వుంది.. చర్చకు రావాలని సిఎం, డిప్యూటి సిఎంలకు సవాల్..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

లడ్డూ వివాదం కొత్త మలుపు తీసుకుంది. ఈ అంశం శాసన మండలిలో తీవ్ర చర్చకు దారి తీసింది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఇందాపూర్ డెయిరీ అంశాన్ని ప్రస్తావిస్తూ అధికార కూటమిని లక్ష్యంగా చేసుకున్నారు. దేవదేవుడి ప్రసాదంపై అసత్యాలు ప్రచారం చేశారని, ఎలాంటి కొవ్వు లేదని సీబీఐ తేల్చిందని శాసనమండలి విపక్షనేత బొత్సా సత్యనారాయణ మండిపడ్డారు. వాస్తవాలు తేల్చాలంటే సభలో సమగ్ర చర్చ జరగాలని తాము కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు.శాసన మండలిలో ఇందాపూర్ డెయిరీపై చర్చకు (మిగతా 2లో)

## మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ



- ఫీజుల పెంపు నిరనసనల కేసులో విజ్ఞప్తి తిరస్కరణ..
- విద్యార్థి సంఘాల నేతల కిడ్నాప్, ఇతర ఆరోపణలపై సీరియస్..
- విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బంది పాత్రపై దర్యాప్తు..
- కేసు విచారణ మార్చి మూడవ తేదీకి వాయిదా...

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో మోహన్ బాబు నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయం వ్యవహారం సంచలనంగా మారింది. సినీనటుడు మోహన్ బాబుకు ఇవాళ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విద్యార్థుల ఫీజుల పెంపును వ్యతిరేకిస్తూ నిరసనలు చేపట్టిన విద్యార్థి సంఘాల నేతలను అపహరించి హింసించారన్న కేసులో ఆయన దాఖలు చేసిన విజ్ఞప్తిని ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది.గత నెలలో తిరుపతిలోని విశ్వవిద్యాలయ ప్రాంగణం వద్ద విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఫీజుల విషయంలో యాజమాన్యం అన్యాయంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయానికి చెందిన భద్రతా సిబ్బంది ఆందోళనకారులను బలవంతంగా తీసుకెళ్లినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. గుర్తైన విద్యార్థి నేతలను కొంతకాలం నిర్బంధించి వేధించినట్లు ఆరోపణలు వినిపించాయి. అనంతరం బయటి వ్యక్తుల జోక్యంతో వారిని విడుదల (మిగతా 2లో)

## మదనపల్లె ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నాం

### హోం మంత్రి అనిత ..



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చిన్నారిపై ఘాతుకాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయికి అలవాటు పడిన కులవర్ధన్ ఈ ఘటనకు పాల్పడ్డాడన్నారు. తర్వాత మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని వెల్లడించారు.మదనపల్లెలో చిన్నారిపై హత్యాచారం కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ చెప్పారు. నిందితుడిని మంగళవారం తీసుకెళ్తుండగా పోలీసుల నుంచి తప్పించుకున్నాడని.. ప్రత్యేక బృందాలతో గాలిస్తుండగా కనసానివారిపల్లె చెరువులో బుధవారం ఉదయం మృతదేహం లభ్యమైందని చెప్పారు. ఈ విధంగా మత్తుపదార్థాలు, డ్రగ్స్, గంజాయి లాంటివి ఎవరైనా సేవించినా, ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరంగా శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరీ ముఖ్యంగా చిన్నారులపై, యువతులపై, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామన్నారు. ఈ విషయంలో తన,మన అనేది చూడమన్నారు. ఇదిలావుంటే అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చిన్నారిపై హత్యాచారం కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ చెప్పారు. నిందితుడిని మంగళవారం తీసుకెళ్తుండగా పోలీసుల నుంచి తప్పించుకున్నాడన్నారు. మదనపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. కులవర్ధన్‌ను రక్షక్ వాహనంలో తరలిస్తుండగా తప్పించుకున్నాడు. ప్రత్యేక బృందాలతో గాలిస్తుండగా కనసానివారిపల్లె చెరువులో బుధవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. దీనిపై అతడి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాం' అని ఎస్పీ ధీరజ్ తెలిపారు.

## ఏఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

### ప్రధాని మోడీతో భేటీ అయినట్లు వెల్లడి



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

సాంకేతిక ప్రపంచంలో భారత్ తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగంగా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. సుందర్ పిచాయ్ ఈ శిఖరాగ్ర సమావేశంలో 20న కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం భారత దేశానికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే చాలా మంది మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నారు' అంటూ రాసుకొచ్చారు.

## ఆధారాలతో రండీ



- అనవసరపు గొడవలు చేయడం కాదు..
- మేము చర్చకు సిద్ధంగా వున్నాం.. మీచేతనైతే రండీ..!
- చేసిన పాపాలు బయటపడకుండా వైసీపీ చేస్తోన్న రాద్ధాంతం..
- హెూంమంత్రి వంగలపూడి అనిత..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసిపి సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్ధాంతంగా అభివర్ణిం చారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని (మిగతా 2లో)

## అంబటికి ఊరట



- గుంటూరు జిల్లా కోర్టులో బెయిల్ మంజూరు..
- పోలీస్ కస్టడీ పిటీషన్‌ను తిరస్కరించిన న్యాయస్థానం..
- లక్కీడ్రా కేసులో కస్టడీ అవసరం లేదన్న అభిప్రాయం..
- జైలు నుంచి అంబటి విడుదల...

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

అంబటి రాంబాబుకు న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. లక్కీ డ్రా కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న ఆయనకు గుంటూరు జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల కస్టడీకి అప్పగించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను జిల్లా సెషన్స్ న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ కేసు విచారణ దశలో ఉన్నప్పటికీ కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాల్సిన అవసరం లేదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.సత్తెనపల్లి నియోజక వర్గంలో 2023 సంక్రాంతి సంబరాల పేరుతో అక్రమంగా లక్కీ డ్రా నిర్వహించి కోట్ల రూపాయలు వసూలు చేశారనే ఆరోపణలపై కేసు నమోదు అయింది. ఈ నేపథ్యంలో అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన రాజ మండ్రి సెంట్రల్ జైలులో (మిగతా 2లో)

## విభజన చట్టంలోని హామీలకై నిలదీయండి



### విభజనతో 80వేల కోట్లు రావాల్సి ఉంది
### వీటి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

**రాజమండ్రి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రావాల్సిన రూ.80 వేల కోట్ల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఉండవల్లి అరుణ్ కుమార్ సూచించారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా కూడా విభజన హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు.రాజమండ్రిలో బుధవారం మీడియాతో ఉండవల్లి మాట్లాడారు. విభజన వల్ల ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడటానికి సుప్రీంకోర్టులో ఓ అడ్వొకేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయటం మంచిది కాదన్నారు. లడ్డూ కల్తీ చేసిన వారిపై సిట్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఉన్న హెరిటేజ్, భారతి సిమెంట్స్ ప్రధాన కార్యాలయాలను అమరావతికి తీసుకురావాలని సూచించారు. వైసీపీ తరహాలోనే కూటమి ప్రభుత్వం కూడా కక్ష సాధింపు చర్యలకు వెళ్లకూడదని హితవు పలికారు. చంద్రబాబును జైల్లో పెట్టడం వల్ల జగన్‌కు నష్టమే జరిగిందని..వైసీపీ నేతలను జైల్లో పెడితే చంద్రబాబుకు (మిగతా 2లో)

## రూ..37,899కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం



### రాష్ట్ర పెట్టుబడులకు భారీ ఊతం
### 56,692 మందికి ఉపాధి అవకాశాలు

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో 15వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా వివిధ రంగాలకు చెందిన కంపెనీలు సమర్పించిన పెట్టుబడి ప్రతిపాదనలను ఈ సందర్భంగా సమగ్రంగా పరిశీలించారు. పరిశ్రమల స్థాపన, విస్తరణకు అనుకూలమైన ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించి మొత్తం రూ. 37,899 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు.ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా 56,692 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. యువతకు స్థానికంగా ఉపాధి కల్పించడం, ప్రాంతీయ అభివృద్ధిని సమతుల్యం చేయడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.సమావేశంలో సమాచార సాంకేతిక రంగం, విద్యుత్ ఉత్పత్తి రంగం, పర్యాటక అభివృద్ధి, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, మౌలిక సదుపాయాల నిర్మాణం, ఇతర పరిశ్రమల విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ప్రతి ప్రతిపాదనలో పెట్టుబడి పరిమాణం, (మిగతా 2లో)

# సీఎం ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం

## కుప్పం రైల్వే స్టేషన్‌కు రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే రంగంలో కీలక ప్రతిపాదనకు ఆమోదం లభిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సూచనల మేరకు చిత్తూరు జిల్లా కుప్పం రైల్వే స్టేషన్‌కు రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల మంజూరైంది. ఈ నిర్ణయంతో కుప్పం ప్రాంత ప్రజల ప్రయాణ సౌకర్యాలు గణనీయంగా మెరుగు పడనున్నాయి.వాస్కోడగామా--వేలంకణి మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైలు కుప్పం స్టేషన్‌లో ఆగనుంది. దాదర్ సెంట్రల్--పాండిచ్చేరి మధ్య నడిచే మరో ఎక్స్‌ప్రెస్ రైలుకు కూడా స్టాప్ మంజూరు చేశారు. ఈ రెండు రైళ్ల నిలుపుదలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్వయంగా ముఖ్యమంత్రికి లేఖ రాసి సమాచారం అందించారు.ఈ నెల 10న ఢిల్లీలో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు రైల్వే మంత్రిని కలిసి కుప్పం రైల్వే స్టేషన్ అభివృద్ధి, రైళ్ల నిలుపుదల అంశాలను ప్రస్తావించారు. స్థానిక ప్రజల అవసరాలు, పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య, ప్రాంతీయ అభివృద్ధి దృష్ట్యా ఈ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాప్ ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన రైల్వే మంత్రి అధికారులతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అనంతరం కుప్పం స్టేషన్‌లో ఈ రెండు రైళ్లకు నిలుపుదల మంజూరు చేస్తూ ఆమోదం తెలిపారు.ఈ నిర్ణయంతో కుప్పం ప్రజలకు ఇకపై దీర్ఘదూర ప్రయాణాల్లో సౌలభ్యం కలగనుంది. ఇప్పటివరకు సమీప పట్టణాలకు వెళ్లి రైళ్లు ఎక్కాల్సిన ఇబ్బందులు తగ్గనున్నాయి. వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు, యాత్రికులకు ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ముఖ్యంగా మహారాష్ట్ర, గోవా, తమిళనాడు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ప్రత్యక్ష రైలు సౌకర్యం లభించనుంది. తన సొంత నియోజకవర్గానికి కేంద్రం నుంచి మరో కీలక సౌకర్యాన్ని సాధించడంలో సీఎం చంద్రబాబు విజయవంతమయ్యారని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. కుప్పం అభివృద్ధి దిశగా ఇది మరో ముందడుగుగా భావిస్తున్నారు. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై కుప్పం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే అధికారిక షెడ్యూల్ ప్రకారం ఈ రెండు రైళ్లు కుప్పం స్టేషన్‌లో ఆగనున్నాయి.

# దక్షిణాదిలో ఆచితూచి ఉత్తరాదిలో విస్తరణ దిశగా



**హైదరాబాద్ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

హైదరాబాద్ కేంద్రంగా ఎదిగిన ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ దేశ రాజకీయాల్లో క్రమంగా తన ప్రభావాన్ని విస్తరిస్తోంది. తెలంగాణకు పరిమితమైందన్న అభిప్రాయాన్ని దాటుకుని మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పోటీ చేస్తూ తన ఉనికిని చాటుకుంటోంది. హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కంచుకోటగా మార్చుకున్న పార్టీ, అసెంబ్లీలోనూ స్థిరమైన ప్రాతినిధ్యం కొనసాగిస్తోంది.పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలో విస్తరణ వేగం పెరిగింది. మహారాష్ట్ర అసెంబ్లీలో స్థానాలు గెలుచుకోవడం, బీహార్‌లో ప్రభావం చూపడం, ఉత్తరప్రదేశ్‌లో పోటీ విస్తరించడం ద్వారా ఉత్తరాదిలో తన హవాను చాటింది. గుజరాత్, కర్ణాటక, తమిళనాడులో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగుపెట్టింది.అయితే కేరళలో మాత్రం పార్టీ పోటీ చేయడం లేదు. అక్కడ బలమైన చరిత్ర కలిగిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ప్రభావం, కాంగ్రెస్‌తో దీర్ఘకాలిక మైత్రి కారణంగా ఎంఐఎం ఆచితూచి వ్యవహరిస్తోందనే విశ్లేషణ ఉంది. పార్లమెంట్‌లో రెండు పార్టీల అభిప్రాయాలు అనేక అంశాల్లో సమానంగా ఉన్నప్పటికీ, కేరళ రాజకీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని ఎంఐఎం ప్రవేశం వాయిదా వేస్తోందని భావిస్తున్నారు.మొత్తంగా ఉత్తరాదిలో విస్తరణ, దక్షిణాదిలో వ్యూహాత్మక మౌనం.. ఇదే ఎంఐఎం ప్రస్తుత రాజకీయ దిశగా కనిపిస్తోంది.

# ఐ డోంట్ కేర్.. అంబటి రాంబాబు

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 18:**



సీఎం చంద్రబాబును దూషించిన కేసులో జైలుకు వెళ్లిన వైసీపీ నేత అంబటి రాంబాబు అనంతరం మరో రెండు కేసులు కూడా ఎదుర్కొని,చివరికి అన్ని కేసుల్లోనూ బెయిల్ రావడంతో ఇవాళ రాజమండ్రి జైలు నుంచి బయటపడ్డారు. ఈ సందర్భంగా 18 రోజుల తర్వాత జైలు నుంచి బయటికి వచ్చిన అంబటి రాంబాబుకు మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా,చెర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎంపీ వంగా గీత స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడిన అంబటి రాంబాబు.. తనపై నమోదైన కేసులు రాజకీయ కక్షసాధింపే అన్నారు. తన ఇంటిపై దాడులు, కుటుంబ సభ్యులపై బెదిరింపులు, ఆస్తుల ధ్వంసం జరిగినప్పటికీ తనను జైలుకు పంపించారన్నారు. అన్యాయంగా, అక్రమంగా జైల్లో పెట్టారని, అయినా ఐ డోంట్ కేర్' అంటూ తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోనని తేల్చిచెప్పారు. రాజకీయ ఒత్తిళ్లకు భయపడే వ్యక్తిని కాదని, తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జైలుకు వెళ్లేటప్పుడు సంతోషమే, వచ్చేటప్పుడు సంతోషమేనని ఈ సందర్భంగా అంబటి వ్యాఖ్యానించారు. ఇది పోలీసులు, కూటమి నేతలు కలిసి చేసిన ప్రయత్నమని, 18 రోజులు జైల్లో పెట్టితే భయపడతానని అనుకున్నారేమో గానీ, తనకు భయం లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఒక్క అడుగు కూడా వెనక్కి వేయనని, ఈ పోరాటం ఆగదని తెలిపారు. జైలు జీవితం తనకు కొత్త కాదని, రాజమండ్రి సెంట్రల్ ప్రిజన్ పట్టుదల పెంచే శిక్షణ కేంద్రం లాంటిదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చినప్పుడే జైల్లో ఉండటానికి సిద్ధపడ్డానని, చంద్రబాబు, లోకేష్ ఎప్పటి నుంచో ప్రయత్నం చేస్తున్నారని, పరిస్థితులు తప్పకుండా మారుతాయని అంబటి తెలిపారు. వారు చేసిన పాపానికి పరిహారం తప్పదన్నారు. ఏదైనా కాలమే నిర్ణయిస్తుందన్నారు. దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ వచ్చిందని, దాడికి గురైన తనకు 18 రోజుల జైలు తర్వాత బెయిల్ వచ్చిందన్నారు. తానెక్కడా తప్పు చేయలేదని, తప్పు జరిగితే వెంటనే పశ్చాత్తాప పడతానన్నారు. గుండెలో ప్రాణం ఉన్నంత వరకు జగన్ వెనకే ఉంటానని,మొత్తం ఘటనపై ప్రజల ముందుకు పూర్తి వివరాలు తీసుకువస్తానన్నారు. పత్రికల్లో వచ్చిన ప్రతి అంశంపై సమాధానం చెబుతానన్నారు. పైన దేవుడున్నాడు, ధర్మమే గెలుస్తుందన్నారు.

# ఏఐ కేంద్రంగా భవిష్య భారత్

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

భారత్‌ను ప్రపంచ కృత్రిమ మేధస్సు కేంద్రంగా నిలిపే దిశగా గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రణాళికను ప్రకటించింది. సంస్థ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి సుందర్ పిచాయ్ న్యూఢిల్లీలో జరిగిన కృత్రిమ మేధస్సు ప్రభావం 2026 సదస్సులో ఈ విషయాన్ని వెల్లడించారు.భారత్, అమెరికా, ఆఫ్రికా, ఆసియా--పసిఫిక్ దేశాల మధ్య అధిక సామర్థ్యం గల సముద్రగర్భ కేబుళ్లు, భూభాగ ఫైబర్ మార్గాలు నిర్మించి దేశాన్ని ప్రపంచ డేటా కేంద్రంగా అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. తక్కువ ఆలస్యం, అధిక సామర్థ్యంతో డేటా రవాణా జరిగే విధంగా ఆధునిక డిజిటల్ మార్గాలు ఏర్పాటుచేయనున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా విశాఖపట్నాన్ని అంతర్జాతీయ సముద్రగర్భ గేట్‌వేగా అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటివరకు ముంబై, చెన్నై ప్రాంతాలపై కేంద్రీకృతమైన వ్యవస్థకు భౌగోళిక విస్తరణ కల్పించనున్నారు. విశాఖపట్నం నుంచి సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దిశగా కొత్త మార్గాలు నిర్మించనున్నారు. ముంబై నుంచి పశ్చిమ ఆస్ట్రేలియా దిశగా ప్రత్యేక ఫైబర్ మార్గం కూడా ఏర్పాటు కానుంది. కృత్రిమ మేధస్సు మన జీవితాలలోనే అతిపెద్ద సాంకేతిక మార్పుగా మారుతోందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఆరోగ్య రంగం, వ్యవసాయం, ప్రజా సేవల్లో దీని వినియోగం పెరుగుతోందన్నారు. భాషా వైవిధ్యం, విస్తృత డిజిటల్ వేదికల కారణంగా భారత్ కృత్రిమ మేధస్సు విస్తరణకు అనుకూల దేశమని తెలిపారు.మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల శిక్షణ వేదికకు సాంకేతిక మద్దతు అందించనున్నారు.భౌతిక నెట్‌వర్క్ విస్తరణ, నైపుణ్యాభివృద్ధి చర్యలు కలిసి భారత్‌ను ప్రపంచ కృత్రిమ మేధస్సు ఆర్థిక వ్యవస్థలో కీలక కేంద్రంగా నిలబెట్టనున్నాయని సంస్థ వెల్లడించింది.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

## నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...

## అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన

## పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

## ముంబై క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**

గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తు న్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐఎం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినటుముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఃాతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఆధారాలతో రండి

(మొదటి పేజి (తరువాయి)

చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి పదార్థాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వెంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల్లాగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. మదనపల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# నౌకాదళ వైభవం

(మొదటి పేజి (తరువాయి)

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి కె రామ్మోహన్ నాయుడు, రక్షణ శాఖ రాష్ట్ర మంత్రి అజయ్ భట్ కార్యక్రమానికి విచ్చేశారు.ఉన్నత సైనికాధికారులుగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి, తూర్పు నౌకాదళ కమాండ్ అధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెంథూర్, ఆర్మీ ఈస్టర్న్ కమాండ్ ప్రతినిధులు, వాయుసేన ఉన్నతాధికారులు హాజరై కార్యక్రమాన్ని విశిష్టంగా తీర్చిదిద్దారు.విశాఖపట్నం మరోసారి అంతర్జాతీయ వేదికగా నిలిచింది. భారత నౌకాదళ శక్తిసామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘన ఘట్టంగా ఈ సమీక్ష చరిత్రలో నిలిచిపోయింది.

# హెరిటేజ్‌తో చీకటి ఒప్పందం

(మొదటి పేజి (తరువాయి)

వైయస్‌ఆర్‌సీపీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బొత్సా సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక డొల్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. హెరిటేజ్ సంస్థ ఇందాపూర్‌తో చీకటి ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్ అంశాలపై కూడా చర్చించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఏ వర్గం అవసరాలు తీర్చలేని బడ్జెట్ ప్రవేశపెట్టారని ఆరోపించారు. తాము చర్చించాలని కోరితే డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.తాము చెప్పిన దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలు తేల్చడానికి చర్చకు రావాలని, ఆధారాలతో సహా నిరూపిస్తామని బొత్సా సవాల్ చేశారు. 320 రూపాయలకు కొనుగోలు చేసే నెయ్యిని 700 రూపాయలకు పెంచడం వెనుక కారణం ఏమిటో వెల్లడించాలని కోరారు. పాల ధరలు అప్పట్లో తక్కువగా ఉండి ఇప్పుడు పెరిగాయని చెబుతున్నారని, ఏ సంవత్సరంలో పాల ధర ఎంత ఉందో సభలో చర్చించాలన్నారు.చంద్రబాబు, పవన్‌కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని ఆయన కోరారు. ఈ దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి హెరిటేజ్‌కు లాభం చేకూర్చడానికే ఇందాపూర్‌ను తెచ్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇందాపూర్‌ను అడ్డుపెట్టుకుని హెరిటేజ్‌కు దోచిపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇద్దరు ఎమ్మెల్సీలు ప్రలోభాలకు లోనై తమ పార్టీని విడిచిపెట్టారని పేర్కొన్నారు. ఇందాపూర్‌తో లాలూచీ పడి దోచుకోవాలనే ప్రయత్నం జరిగిందని ఆరోపిస్తూ, తాము చెప్పేది అబద్ధమైతే చర్చకు రావాలని మళ్లీ సవాల్ విసిరారు. వైయస్‌ఆర్‌సీపీ పరిపాలనలో లోపం ఉంటే ఈ ప్రభుత్వ కాలంలో ఆదాయం పెరగాలని కదా అని బొత్సా ప్రశ్నించారు.

# మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజి (తరువాయి)

చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా మోహన్ బాబు తన సహాయకుడు సతీష్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు అభియోగాలు నమోదు చేశారు. దీనికి సంబంధించిన సందేశాలను కూడా పోలీసులు సేకరించినట్లు తెలుస్తోంది.తనపై అరెస్టు చర్యలు చేపట్టవద్దని కోరుతూ మోహన్ బాబు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ విజ్ఞప్తిపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఆయన అభ్యర్థనను తిరస్కరించారు. కేసుపై లోతైన విచారణ అవసరమని పేర్కొంటూ తదుపరి విచారణను మార్చి మూడవ తేదీకి వాయిదా వేశారు.ఉన్నత న్యాయస్థానం తీర్పుతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యా వర్గాలు, రాజకీయ వర్గాల్లో చర్చలు కొనసాగుతున్నాయి. పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసి తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారు.

# రూ..37,899కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం

(మొదటి పేజి (తరువాయి)

ఉపాధి సృష్టి సామర్థ్యం, స్థానిక వనరుల వినియోగం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసు కున్నారు. పెట్టుబడి దారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీటి సరఫరా, అనుమతుల మంజూరు వంటి ప్రక్రియలు వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పారదర్శక విధానాలతో రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి. నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అధికారులు తెలిపారు. భారీ పెట్టుబడుల ఆమోదం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# విభజన చట్టంలోని హామీలకై నిలదీయండి

(మొదటి పేజి (తరువాయి)

కూడా నష్టమే జరుగుతుందని చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను ఇబ్బందులకు గురి చేయటాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఉండవల్లి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్‌పై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. కర్నూలు కోవాబన్ వలీకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. బీజేపీ అలయన్స్‌లో ఉండి ముస్లింకి లోకేశ్ అండగా నిలవడంపై అభినందించాలని పేర్కొన్నారు.



దుద్దేకుంటలో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దాం

**దుద్దేకుంటలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన..**
**ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప..**

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్‌గా మారుద్దాం అన్న ప్రభుత్వ లక్ష్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పెద్దన్న మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడం అధికారులు ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడంతో కొంతమంది తల్లిదండ్రులు బాల్యవివాహాలను చేస్తున్నారని, బాల్య వివాహాల వలన ఇద్దరికీ చాలా ప్రమాదకరమన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వము బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాల్య వివాహాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతాయని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏ గ్రామంలోనైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. అనంతరం బాల్య వివాహాలను నిర్మూలనకు తమ బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## ఇంటింటికి వెళ్లి పన్ను వసూళ్ల పరిశీలన

**డిప్యూటీ ఎంపీటీవో శశికళ.. ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
యాడికి మండలంలోని 14 పంచాయితీలలో ఇంటి పన్ను, కుళాయి పన్ను వసూళ్లను అధికారులు పరిశీలించారు. పన్నులు 100 శాతం వసూలు చేయాలన్న అధికారుల ఆదేశాల మేరకు బుధవారం యాడికి మేజర్ పంచాయితీలోని పిన్నేపల్లి గ్రామంలో బిల్ కలెక్టర్లు ఇంటింటికి వెళ్లి వసూలు చేస్తున్నారా లేదా అని డిప్యూటీ ఎంపీడీవో శశికళ. ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్ పరిశీలించారు. ప్రధానంగా యాడికి మేజర్ పంచాయితీ పన్ను వసూలు చాలా పెండింగ్లో ఉన్నాయని ప్రజలు పంచాయతీ బిల్ కలెక్టర్‌లు వచ్చిన వెంటనే బిల్లు చెల్లించాలని వారు కోరారు. కొందరు కొత్త బిల్ కలెక్టర్లు వచ్చినవారికి ప్రజలు బిల్లు కట్టడం లేదని వారికి గుర్తింపు కార్డు ఇచ్చి పంపిస్తామని ప్రజలు గమనించి పంచాయతీ సిబ్బంది వచ్చిన వెంటనే ఇంటి పన్ను కోలాయ పనులు చెల్లించి గ్రామపంచాయతీకు సహకరించాలని ప్రజలకు డిప్యూటీ ఎంపీడీవో శశికళ. యాడికి ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్ కోరారు.



పన్ను వసూళ్లను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ. ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్



పిన్నేపల్లిలో పన్ను వసూళ్లను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ. ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్

## పి. వెంగన్నపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

**సైకిళ్లు అందించిన సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ ..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
యాడికి మండల పరిధిలోని పి. వెంగన్నపల్లి జెడ్పి హైస్కూల్ విద్యార్థినులకు గుడిపాడు గ్రామ సమీపంలో ఉన్న సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ ద్వారా 20 సైకిళ్ల పంపిణీ చేశారు. పి. వెంగన్నపల్లి జెడ్పి హైస్కూల్లో 2026 సంవత్సరంలో బాలికా విద్యను ప్రోత్సహించే దిశగా రవాణా సౌకర్యం లేక పాఠశాల మానేసే పరిస్థితిని నివారించేందుకు, గుడిపాడు గ్రామ సమీపంలో ఉన్న సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ (గుడిపాడు యూనిట్) ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టింది. తమ సామాజిక బాధ్యత (జూ=) లో భాగంగా పి. వెంగన్నపల్లి గ్రామంలోని జెడ్పి హైస్కూల్ కు చెందిన 20 మంది విద్యార్థినులకు బుధవారం ఎంఈఓ కాశప్ప చేతుల మీదుగా ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాగర్ సిమెంట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, “దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినులు రవాణా ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ సైకిళ్లను అందజేస్తున్నాం. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినులు ఈ సైకిళ్లను తిరిగి పాఠశాలకు అప్పగించాలి, తద్వారా తర్వాతి బ్యాచ్ విద్యార్థినులకు ఇవి ఉపయోగపడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాశప్ప.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ మరియు సాగర్ సిమెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.



పి వెంగన్న పల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థినులకు సాగర్ సిమెంట్ కర్మాగారం అందించిన 20 సైకిళ్ల పంపిని చేస్తున్న ఎంఈఓ కాశప్ప

## అంగన్వాడీ విద్యార్థులకు ప్రీస్కూల్ మెటీరియల్ ఎంతో ఉపయోగం

**అంగన్వాడీ విద్యార్థులకు ప్రీస్కూల్ మెటీరియల్ వితరణ..**
**సుజిలాన్, రేనోమ్ మాస్ ఎన్జీవో సంస్థ..**
**ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప..**

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
అంగన్వాడీ విద్యార్థులకు సుజిలాన్, రేనోమ్ మాస్ ఎన్జీవో సంస్థ అందించిన ప్రీస్కూల్ మెటీరియల్ చిన్నారులకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప పేర్కొన్నారు. బుధవారం బెళుగుప్ప మండలం పరిధిలోని దుద్దేకుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారులకు అవసరమైన ప్రీస్కూల్ మెటీరియల్‌ను సుజిలాన్, రేనోమ్ మాస్ ఎన్జీవో సంస్థ వారు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి,సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుద్దేకుంట గ్రామంలోని 1,2,3 అంగన్వాడీ కేంద్రాల విద్యార్థులకు అవసరమైన ప్రీస్కూల్ మెటీరియల్ ను సుజిలాన్, రేనోమ్ మాస్ ఎన్జీవో సంస్థ వితరణ చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వము అంగన్వాడీ విద్యార్థులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. దానితోపాటు దాతల సహకారం కూడా అందించడంతో విద్యార్థులకు మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.



అంగన్వాడీ విద్యార్థులకు ప్రీస్కూల్ మెటీరియల్ అందిస్తున్న ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, సుజిలాన్ సంస్థ ప్రతినిధి సత్య,రేనోమ్ మాస్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి

అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, సుజిలాన్ సంస్థ నుంచి సత్య, రేనోమ్ మాస్ ఎన్జీవో సంస్థ నుంచి ప్రవీణ్ లు ప్రీస్కూల్ మెటీరియల్ ఆయా సెంటర్ల అంగన్వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, సుజిలాన్ సంస్థ ప్రతినిధి సత్య, రేనోమ్ మాస్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శక్తి యాప్, బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన

**ఏఎస్ఐ.విజయ గౌరి..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
యాడికి మండలంలోని రాయల చెరువు గ్రామ సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాల, యాడికి బస్టాండ్ సర్కిల్‌లో బుధవారం ఏఎస్ఐ విజయ్ గౌరి శక్తి యాప్ బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. శక్తి యాప్ ద్వారా ఏమైనా ప్రమాదాల్లో ఉన్న సమయంలో 100.112.1098 నెంబర్లకు ఫోన్ చేయగా వెంటనే పోలీసులు రక్షణ కవచంలా కాపాడుతారన్నారు. శక్తి



యాడికి బస్టాండ్ సర్కిల్లో మహిళలకు శక్తి యాప్‌పై అవగాహన కలిగిస్తున్న ఏఎస్ఐ విజయ్ గౌరి



రాయలచెరువు ఆదర్శ పాఠశాలలో విద్యార్థినీలకు శక్తి యాప్, బాల్య వివాహలపై వివరిస్తున్న ఏఎస్ఐ విజయ్ గౌరి

యాప్ ద్వారా మీరు ఉన్న ప్రదేశం లొకేషన్ లో తెలుసుకొని వెంటనే పోలీసులు ఆ ప్రదేశానికి వచ్చి మీకు రక్షణ కలిగిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మంచి స్పర్శ చెడు స్పర్శ మధ్య తేడాలను వివరించారు. మీ రక్ష నే మా బాధ్యత, మంచి అలవాట్లకు వెళ్లండి చెడు అలవాటుకు వెళ్లి చెడు అలవాటకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు అంటూ వాటి వలన జరిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలు జరిపితే చట్టరిత్త నేరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్ గౌరీ. ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



రాయలచెరువు ఆదర్శ పాఠశాలలో విద్యార్థినీలకు శక్తి యాప్, బాల్య వివాహలపై వివరిస్తున్న ఏఎస్ఐ విజయ్ గౌరి

### జగనన్న లేఅవుట్లలో మిగులు భూముల

## ఆక్రమణలపై విచారణ జరిపించాలి

**జనసేన నాయకులు**
**పోతురాజు చిన్న వెంకటేశు..**

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
గుత్తి మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న లేవట్లలో మిగులు స్థలాల ఆక్రమణలపై విచారణ జరిపించాలని గుత్తి మండల జనసేన నాయకులు పోతురాజు చిన్న వెంకటేశు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న జగనన్న లేఅవుట్, కొత్తపేట జగనన్న లేఔట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అప్పటి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఒక్కొక్కరికి ఒక్క సెంటు చొప్పున పంపిణీ చేయటానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి వివిధ ప్రాంతాల్లో స్థలాలను సమీకరించిందన్నారు. అయితే వివిధ ప్రాంతాల్లో గల జగనన్న లేఔట్లలో అప్పటి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఒక్కొక్కరికి ఒక్కొక్క సెంటు మాత్రమే పంపిణీ చేసిందని ఆయన తెలిపారు. అయితే ప్రభుత్వం పంపిణీ చేయగా వివిధ ప్రాంతాల్లో దాదాపు పదుల సంఖ్యలో ప్రభుత్వ భూములు మిగిలిపోయాయన్నారు. అయితే అప్పటి వైఎస్ఆర్సిపి నాయకులు వివిధ ప్రాంతాలకు చెందిన వారు లబ్ధిదారులకు పంపిణీ చేయగా మిగిలిన భూములను ఒక్కో నాయకుడు వారి వారి స్థాయిలను బట్టి పది సెంట్లు మొదలుకొని దాదాపు 50 సెంట్ల వరకు ఆక్రమించుకున్నారన్నారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని తాడిపత్రి రోడ్ల గల జగనన్న లేఅవుట్ కొత్తపేట లేఅవుట్ గుత్తి లచాన్నపల్లి మార్గమధ్యమంలోని జగనన్న లేఅవుట్లను పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి అన్నారు .ఈ విషయాలపై అనేక సందర్భాల్లో అప్పటి అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదన్నారు. వైకాపా నాయకులు ఆక్రమించుకున్న ప్రభుత్వ మిగులు భూములు నేడు కోట్లు విలువ చేస్తున్నాయని ప్రభుత్వ భూములను రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గల ప్రభుత్వ మిగులు భూములను వైఎస్ఆర్సిపి నాయకులు



జగనన్న లేఔట్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన 10 , 20 సెంట్ల బేస్ మట్టాలను పరిశీలిస్తున్న పోతురాజు చిన్న వెంకటేష్

చోటామోటా అధికార పార్టీకి చెందిన నాయకులు కుమ్మక్కై నకిలీపట్టాలను సృష్టించి లక్షలకు నకిలీ పట్టణంలో అన్ని సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తాడిపత్రి రోడ్డు జగనన్న లేఔట్ తో పాటు కొత్తపేట లేఅవుట్ మరియు నేమాతబాద్ సమీపంలోని లేఔట్ లోను లచ్చన్నపల్లి మార్గంలో గల జగనన్న లేఔట్లను చెట్నేపల్లి గ్రామ సమీపంలోని జగనన్న లేఔట్‌లో పెద్ద ఎత్తున అక్రమాల చోటుచేసుకున్నాయన్నారు. చెట్నేపల్లి గ్రామానికి చెందిన కొందరు చోటామోటా నాయకులు అధికారులతో కుమ్మకై నకిలీ ఇళ్ల పట్టాలు సృష్టించి వాటిని ఇప్పటికే అన్ని సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది. కోట్లు విలువ చేస్తే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్న అటు రెవెన్యూ అధికారులు కానీ ఇటు మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకొకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కొందరు చోట మోటా నాయకులు నకిలీ పత్రాలను సృష్టించి అన్ని ఎదేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్న నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ అధికారుల పైన మున్సిపల్ అధికారుల పైన వచ్చే సోమవారం జిల్లా కేంద్రంలో జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని పోతురాజు చిన్న వెంకటేష్ తెలిపారు.



జగనన్న లేఔట్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన 10 , 20 సెంట్ల బేస్ మట్టాలు



ఊంజల సేవ నిర్వహిస్తున్న దృశ్యం

## శయనోత్సవంతో ముగిసిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
ఒకటో రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉదయం వసంతోత్సవం ఆనందంగా సాగింది. ధ్వజ అవరోహణ కలిశాల ఉద్వాసనను నిర్వహించారు సాయంత్రం కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా శివపార్వతులు ఊంజల సేవ,శయనోత్సవముతో కార్యక్రమాలు కన్నుల పండుగ సాగాయి. కార్యక్రమంలో ఆలయం ఈవో నాగేంద్రుడు చైర్మన్ నరేంద్ర చౌదరి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు



ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
యాడికి మండల కేంద్రంలో అమీనా కంటి వైద్య ఆసుపత్రి నందు బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం లకు విశ్లేష స్పందన లభించినది. బుధవారం అమీనా కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నంద్యాల శాంతి రామ్ కంటి ఆసుపత్రి వారిచే మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర అమీనా ఆప్టికల్స్ లో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వివిధ కంటి జబ్బులు ఉన్న 80 మందికి కంటి వైద్య నిపుణులు తిప్పే స్వామి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 22 మందికి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఉచిత బస్సు, భోజన వసతి సౌకర్యము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా కంటి ఆసుపత్రి యజమాని సయ్యద్ పాల్గొన్నారు.

## మందకృష్ణను కలిసిన నియోజకవర్గం కన్వీనర్ దేవరాజ్

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగని కర్నూలు జిల్లాకు వచ్చిన సందర్భంగా పత్తికొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో యాడికి మండలం పిన్నేపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ దేవరాజ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు వివరాలు, ఎస్సీ సమస్యలు, నాయకుల పనితీర్పు అడిగి తెలుసుకున్నారు. అందరూ కలసి ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.



పత్తికొండలో మందకృష్ణను కలిసిన తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ దేవరాజ్

## అబాకస్ పోటీలో శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ విద్యార్థుల ప్రతిభ

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకాస్ పోటీలలో స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచినట్లు కరెస్పాండంట్ శ్రీనివాసులు, హెచ్ ఎమ్ సుమ పేర్కొన్నారు.పాఠశాల కు చెందిన బి.సంతోష్, కె. ఆదిత్య చంద్రారెడ్డి, బి. జ్ఞానేశ్వర్ లు విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో తృతీయ స్థానంలో నిలిచారు. ఆ విద్యార్థులను విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సర్టిఫికెట్లు మెమెంటుతో సత్కరించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను కరెస్పాండంట్ శ్రీనివాసులు, హెచ్ ఎమ్ సుమ వారిని అభినందించారు.



అబాకస్ పోటీలలో తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం


ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన నిర్వాహకుడు డి.దేవరాజు

## ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**నిర్వాహకులు డి. దేవరాజు**

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
అగలి మండలం మధుడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఆధార్ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఆధార్‌కు సంబంధించిన బయోమెట్రిక్ అప్డేట్, ఐరిస్ స్కాన్, పేరు మార్పులు, ఫోటో అప్డేట్, పుట్టినతేదీ మార్పు,సెల్ నెంబరు లింక్, మార్పుతో పాటు పిల్లలకు కొత్తగా ఆధార్ కార్డ్ తీయబనున్నారు. .వీటికి తగిన ఆధారాలతో హాజరై సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ కేంద్రం నిర్వాహకులు డి.దేవరాజు తెలియజేశారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9490428958, 93926 48156 లను సంప్రదించాలన్నారు.

# ఉచితం ఉంది.. భద్రత లేదు!

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోంది. పథకం ఉద్దేశం మంచిదైనా, అమలులో తీవ్ర లోపాలు ప్రజల ప్రాణాలకే ముప్పుగా మారుతున్నాయి. ఉచిత ప్రయాణం కారణంగా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగినా, ఆ స్థాయికి తగినన్ని బస్సులు ఏర్పాటు చేయకపోవడం వల్ల రద్దీ మార్గాల్లో ప్రయాణం నరకయాతనగా మారింది.ప్రత్యేకించి బత్తలపల్లి వంటి ముఖ్య కూడళ్లలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. బుధవారం ధర్మవరం నుంచి పులివెందులకు వెళ్లే బస్సు కూడలిలో ఆగగానే ప్రయాణికులు బస్సుకు వేలాడుతూ ఎక్కిన దృశ్యాలు కనిపించాయి. లోపల నుంచి కండక్టర్ ఎంత చెప్పినా, బయట ఉన్నవారికి వినిపించని పరిస్థితి నెలకొంది.పట్టు జారి కింద పడితే బాధ్యత ఎవరిది అంటూ డ్రైవర్లు, కండక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన బస్సులు వచ్చినట్లే నిండిపోతుండటంతో ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. స్టేజీల్లో ఆపకుండా ముందే ప్రయాణికులను దింపడం, బస్సులు నిలపకుండా వెళ్లిపోవడం వంటి ఘటనలపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మహిళలు, విద్యార్థులు, వృద్ధులు సీటు సంగతి అటుంచి, బస్సులో అడుగు పెట్టడమే కష్టంగా మారింది. తలుపుల వద్ద వేలాడుతూ ప్రయాణించాల్సిన దృశ్యాలు నిత్యసాధారణమయ్యాయి. ఇది ప్రయాణమా..లేక ప్రాణాలతో ఆడుకునే ప్రమాదకర ఆటనా..అన్న ప్రశ్నలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి.
ఈ రద్దీ కారణంగా బస్సు సిబ్బంది, ప్రయాణికుల మధ్య వాగ్వాదాలు జరుగుతున్నాయి. పాలకుల నిర్లక్ష్యానికి బలవుతున్నది మాత్రం ఆర్టీసీ సిబ్బంది, సామాన్య ప్రజలే. పథకాలు ప్రకటించడం కాదు ముఖ్యం,వాటిని సురక్షితంగా అమలు చేయడమే అసలు అవసరం. రద్దీ మార్గాల్లో వెంటనే అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


బస్సు ఫుట్ బోర్డు మీద నిలుచున్న ప్రయాణికులు, ఎక్కేందుకు నిల్చున్న జనాలు


షూటింగ్ బాల్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులతో మాల్యవంతం జడ్పీ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో మాల్యవంతం జడ్పీ విద్యార్థుల ప్రతిభ

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో మండలంలోని మాల్యవంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటుతూ ఘన విజయాలు సాధించారు. ఈనెల 14, 15 తేదీల్లో ధర్మవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా జట్టు తరపున పాల్గొన్న మాల్యవంతం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు.ముఖ్యంగా బాలికల విభాగంలో బాపట్ల జిల్లా జట్టుపై ఘన విజయం సాధించి విన్నర్గా నిలవడంలో మాల్యవంతం పాఠశాల విద్యార్థినులు కీలక పాత్ర పోషించారు. వారి సమిష్టి కృషి, పట్టుదల ఫలితంగా శ్రీసత్యసాయి జిల్లా జట్టుకు రాష్ట్రస్థాయిలో గౌరవం దక్కింది.ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో విజేతల అభినందన సభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకృష్ణారెడ్డి విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. క్రీడల్లో రాణించడం వల్ల క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇది బలమైన పునాది అవుతుందని ఆయన పేర్కొన్నారు.పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, జయరాం, ఉమాదేవి, శైలజ, ఆర్ ఉమాదేవి, పార్వతి, అరుణ, వెంకట రాముడు,తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.

## వైభవోపేతంగా శ్రీసీతారామాంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండలంలోని పోట్లమర్రి గ్రామంలో వెలసిన శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయ పదవ వార్షికోత్సవ వేడుకలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటలు నుంచి దేవాలయ ప్రధాన అర్చకులు కొమాండూరు మారుతి ప్రసాద్ పంచాంమృత అభిషేకం, వివిధ అర్చనలను వైభవంగా నిర్వహించారు.ఆంజనేయస్వామి, సీతారామలక్ష్మణులు,వినాయకుడు ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం ఆకుపూజ నిర్వహించారు. భజనలు, హనుమాన్ చాలీసాను పఠించారు. తెల్లవార్లు భజన నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో అర్చకులు రమేష్ ప్రసాద్, సాయికృష్ణలతో పాటు గ్రామ పెద్దలు. దేవాలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజమే లక్ష్యం

**పౌష్టికాహారంతోనే త్వరితగతిన కోలుకునే అవకాశం.. వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్..**

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
క్షయ వ్యాధి నిర్మూలనకు సమాజమంతా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని, మందులతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే క్షయ బాధితులు త్వరగా కోలుకునే అవకాశం ఉందని వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు.బుధవారం బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 14 మంది క్షయ బాధితులకు ఉచితంగా మందులు, పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ రహిత సమాజాన్ని సాధించడం కోసం ప్రభుత్వం ఉచితంగా మందులతో పాటు మంచి పోషకాహారం అందిస్తుందని తెలిపారు.బాధితుల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఒక్కో కిట్‌లో ఒక్కో కేజీ చొప్పున వేరుశనగలు, కందిపప్పు, మినపప్పు, శనగలను అందజేశామని వివరించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్ల అశ్వర్థ నారాయణ, జిల్లా టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎరుకలప్ప, బాష తదితరులు పాల్గొన్నారు.


క్షయవ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్స్ అందజేస్తున్న వైద్యాధికారి అరుణ్ కుమార్

## యాచకులు, సాధువులకు ఆర్ ధృవ అన్నదానం

**గుడిబండ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహాదానం అంటారు. అందులోనూ నా అంటూ ఎవరూ లేని అనాథ బిక్షాటన (యాచకులు)చేసేవారికి, ఆ శివుడినే నమ్ముకొన్న సాధువులకు తనవంతు సాయంగా హెచ్.హరీష్, పవిత్ర దంపతుల అన్నదానం చేశారు. గుడిబండ మండలం తిమ్మలాపురం గ్రామానికి చెందిన హెచ్.హరీష్, పవిత్ర దంపతుల కుమారుడు చిన్నారి రాయుడుగారి ధృవ హేమావతి సిద్దేశ్వర స్వామి సిడిమాను ఉత్సవంలో బుధవారం పాల్గొని స్వామి సన్నిధి ముంగిట ఉండే యాచకులు, సాధువులకు ఉదయం అల్పాహారం, తాగునీరును అందించారు. ఈ సందర్భంగా యాచకులు, సాధువులు మాట్లాడుతూ దేవుని దర్శనార్థం వచ్చేవారు తమకు ఏ రూపాయో రెండు రూపాయలో వేసి వెళ్ళిపోతుంటారని, అయితే తమ ఆకలి బాధను అర్థం చేసుకొని ఉదయాన్నే అల్పాహారం అందించడం చాలా సంతోషమయ్యిందన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు చిన్నారికి సదా ఉండాలని నిండు మనసుతో ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు.


చిన్నారిని ఆశీర్వదిస్తున్న దృశ్యం


ప్రత్యేక అలంకరణలో పోట్లమర్రి ఆంజనేయస్వామి

# ఘనంగా ప్రత్యంగాదేవి ఊరేగింపు

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
ప్రత్యంగాదేవి అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నరసంబూది గ్రామంలో వెలసిన ప్రత్యంగాదేవి మాతను శివరాత్రి వేడుకల సందర్భంగా సోమవారం కోడిపల్లి గ్రామానికి ప్రత్యేక పూజల నిమిత్తం తీసుకెళ్లినట్లు అర్చకులు మారుతి తెలిపారు. తిరిగి ఆ దేవతను నరసంబూది గ్రామానికి తీసుకెళ్లే క్రమంలో ప్రత్యేకంగా వివిధరకాల పూలు విద్యుత్ దీపాలతో అమ్మవారిని అలంకరించి మంటపాన్ని ఏర్పాటు చేసి ట్రాక్టర్లో ఊరేగించారు. డప్పు వాయిద్యాలతో అగళి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్తున్న సందర్భంలో గ్రామ ప్రజలు అడుగడుగునా అమ్మవారికి నీరాజనాలు పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు, పాల్గొన్న భక్తులందరికీ అర్చకులు మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందించారు.


డప్పు వాయిద్యాల మధ్య పురవీధులగుండా ఊరేగింపుగా వెళుతున్న అమ్మవారు


అమ్మ వారిని ట్రాక్టర్లో కూర్చోబెట్టిన దృశ్యం

## సాయం పేర మాయలేడి చేతివాటం..

*ఓ మహిళ వద్ద 5 తులాల బంగారం అపహరణ..*

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
హ్యాండ్‌బ్యాగ్ జాగ్రత్తగా పట్టుకోండి, పెద్ద సంచిలో సురక్షితంగా ఉంచండి అంటూ సాయం చేస్తున్నట్లు నటించిన గుర్తుతెలియని మహిళ, ఓ మహిళ వద్ద నుంచి 5 తులాల బంగారం, నగదును అపహరించిన ఘటన బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే...ధర్మవరం పట్టణానికి చెందిన శకుంతల కదిరి సమీపంలోని గొల్లపల్లికి వెళ్లేందుకు బత్తలపల్లిలో ఆటో దిగింది. రోడ్డువైపు లగేజీతో వేచి ఉన్న సమయంలో ఓ అపరిచిత మహిళ ఆమెను చేరుకొని, బ్యాగ్‌ను పెద్ద సంచిలో ఉంచితే సురక్షితం అని సూచించింది. మాటల్లో దింపుతూ ఆమె దృష్టిని మళ్లించిన దుండగురాలు, హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న 5 తులాల బంగారు ఆభరణాలు, రూ.4,000 నగదును చాకచక్యంగా అపహరించి పరారైంది.కొద్దిసేపటికి అనుమానం వచ్చిన బాధితురాలు బ్యాగ్‌ను తనిఖీ చేయగా నగలు, నగదు మాయమైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. ప్రయాణాల సమయంలో అపరిచితుల మాటలను నమ్మవద్దని, విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


బంగారం పోగొట్టుకున్న శకుంతల

## ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని జయప్రదం చేయండి

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండలకేంద్రంలో గురువారం నిర్వహించే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని మండల విశ్వ హిందు పరిషత్ నాయకులు తెలిపారు. జయంతి ని పురస్కరించుకుని రోళ్ళ మండల విశ్వ హిందు పరిషత్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత ఆవరణం నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ఉదయం 10-30కు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. బస్టాండ్ సర్కిల్ నందు ఛత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.



# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**నల్లమాడ ఎస్సై సతీష్ కుమార్..**

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని నల్లమాడ ఎస్సై సతీష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల నుంచి నల్లమాడ బస్టాండ్ సర్కిల్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పలు నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ వంటి నిషేధిత మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేసే మహమ్మారిగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, సామాజిక పరమైన తీవ్రమైన నష్టాలు కలుగుతాయని వివరించారు. మత్తు పదార్థాలు మొదట తాత్కాలిక ఉత్సాహాన్ని కలిగించినా, క్రమంగా అవి శరీరాన్ని పూర్తిగా బలహీనపరుస్తాయని తెలిపారు. మెదడు పనితీరును దెబ్బతీసి ఆలోచనా శక్తి తగ్గించడం, జ్ఞాపకశక్తి మందగించడం, నిర్ణయ సామర్థ్యం కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. దీర్ఘకాలికంగా వినియోగిస్తే గుండె, కాలేయం, ఊపిరితిత్తులు వంటి ముఖ్య అవయవాలు దెబ్బతిని ప్రాణాపాయం కలగవచ్చని హెచ్చరించారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం


బస్టాండ్ కూడలిలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తున్న దృశ్యం

మత్తు అలవాటు వల్ల యువత చదువుపై దృష్టి కోల్పోయి విద్యను మధ్యలోనే వదిలివేసే పరిస్థితులు వస్తాయని పేర్కొన్నారు. కుటుంబాల్లో కలహాలు పెరగడం, ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం, తల్లిదండ్రుల విశ్వాసాన్ని కోల్పోవడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయని అన్నారు. మత్తుకు బానిసైన కొందరు నేరప్రవర్తన వైపు మళ్లే ప్రమాదం ఉందని, చిన్న తప్పిదం జీవితాంతం మచ్చగా మారవచ్చని చెప్పారు.
డ్రగ్స్ వినియోగం, రవాణా, నిల్వ, విక్రయం వంటి చర్యలు చట్టరీత్యా కఠినంగా శిక్షార్హమని ఎస్సై వివరించారు. దోషిగా తేలితే దీర్ఘకాల జైలుశిక్షతో పాటు భారీ జరిమానాలు విధిస్తారని, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.
యువత తాత్కాలిక ఆనందం కోసం తమ భవిష్యత్తును పణంగా పెట్టవద్దని, చెడు స్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే అప్రమత్తమై అవసరమైతే పోలీసులను సంప్రదించాలని కోరారు.
సమాజం మొత్తం కలిసికట్టుగా ముందుకు వస్తేనే డ్రగ్స్ రహిత నల్లమాడ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఎస్సై సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు..

## సిడి మాను ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి


**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండల పరిధిలో హేమావతి లో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. సిడిమానుకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు


శ్రీ సిద్దేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి

## ఆర్డిటిని కాపాడుకోకపోతే నష్టపోయేది పేదలే

**వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి..**

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
ఆర్డిటిని కాపాడుకోకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేదలందరూ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆర్డిటి సంస్థకు విదేశీ విరాళాల అనుమతులు నిలిపివేయడం వల్ల సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1969లో స్పెయిన్ దేశస్థుడు విన్సెంట్ ఫెర్రర్ అనంతపురంలో స్థాపించిన ఈ సేవా సంస్థ ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో సుమారు 3,500 గ్రామాలను దత్తత తీసుకుని కరువు బాధిత ప్రాంతాల అభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. విద్య, వైద్యం, పేదలకు గృహ నిర్మాణాలు, భూగర్భ జలాల పెంపు కోసం చెక్‌డ్యామ్‌లు, మహిళా సాధికారత కార్యక్రమాలు, క్రీడల అభివృద్ధి, వికలాంగులు, దివ్యాంగులకు చేయూత వంటి అనేక రంగాల్లో సంస్థ సేవలు అందించిందని తెలిపారు. పండ్ల తోటల పెంపకానికి మొక్కల పంపిణీతో పాటు తక్కువ నీటితో సాగు సౌకర్యాలు కల్పించిందన్నారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ ప్రాంతాల్లో ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రులు నిర్మించి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నదని చెప్పారు. అనంతపురంలో క్రికెట్ మైదానం నిర్మించి క్రీడాభివృద్ధికి తోడ్పడిందన్నారు.
అనంతపురం పంగల్ రోడ్డులో సమగ్ర ఉన్నత పాఠశాల, బుక్కరాయసముద్రంలో చిన్నారుల పాఠశాల, కదిరిలో ప్రత్యేక అవసరాలున్న పిల్లల పాఠశాల, కనేకల్లులో చెవిటి పిల్లల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 150 పాఠశాలల్లో రక్షిత త్రాగునీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందిస్తున్నదని తెలిపారు.
ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థకు విదేశీ విరాళాల అనుమతులు నిలిపివేయడం దురదృష్టకరమని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి అనుమతులు పునరుద్ధరించాలని ఆవుటాల రమణారెడ్డి కోరారు. లేకపోతే సంస్థ ఇతర దేశానికి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని, అలా జరిగితే జిల్లాకు అపార నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు.





లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేస్తున్న టీడీపీ నేత శ్రీనివాసరెడ్డి

# సీఎంఆర్ఎఫ్ కింద రూ. 21,084 చెక్కు పంపిణీ

పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామానికి చెందిన బోయ భీమన్నకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 21,084 చెక్కును బుధవారం టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన వారు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లయితే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలవడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమరాయుడు, తాయన్న, పెద్ద నాగేంద్ర, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం కోసం కట్టుబడి ఉంటాం

**హిందూ దర్మం వైపు మా అడుగు జాడలు ..**
**టిడిపి సీనియర్ నాయకులు నాడిగేని చిన్న తాయన్న..**

కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
సనాతన ధర్మం కోసం కట్టుబడి ఉంటామని, హిందూ ధర్మం వైపు మా అడుగులు ముందుకు సాగుతాయని కోసిగి మండలం టీడీపీ సీనియర్ నాయకులు నాడిగేని తాయన్న అన్నారు.మండల కేంద్రమైన కోసిగిలోని తెరుబజార్ మైదానంలో జరుగనున్న శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు, పురస్కరించుకొని భారీ బహిరంగ సభకు తమ వంతుగా టీడీపీ నాయకులు నాడిగేని చిన్న తాయన్న, శివాజీ కమిటీ వారికీ 5వేలు రూపాయలువిరాళంగా అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు నాడిగిన చిన్న తాయన్న మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం కట్టుబడి హిందూ ధర్మం వైపు మా అడుగు జాడలలో బాటలు వేస్తామన్నారు. హిందూ కార్యక్రమాలు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నాడిగేని మహదేవ మహేష్ రామంజి తదితరులు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ కమిటీ సభ్యులకు 5 వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్న తాయన్న

# రూ.10లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ

కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో ఎమ్మెల్యే .బాలనాగిరెడ్డి, ఆయన తనయుడు వైఎస్సార్ సీపీ యువనేత వై. ధరణీధర్ రెడ్డి సహకారంతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి హజరై గ్రామ సర్పంచ్ హారోన్, కాంట్రాక్టర్ బసిరెడ్డి సమక్షంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామంలో తలారి బసవరాజు ఇంటి నుంచి ఎల్ఐసీ బసప్ప ఇంటి వరకు ఎంజీఎన్ఆర్జీఎస్ నిధులు రూ.10లక్షలతో 150 మీటర్లు డ్రయినేజీ, సీసీ రోడ్డు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో 20 మందికి ఎస్సీ కాలనీలో కూలాయిలు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా ప్రారంభించారు. ఆ కాలనీలో చాల కాలంగా సీసీ రోడ్డు డ్రయినేజీ కాల్వ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే సహకారంతో రోడ్డు ఏర్పాటు చేయడం, కాలనీలో తాగునీటి పైప్లాన్ ఏర్పాటు చేసి కులాయిలు ఏర్పాటు చేయడం పై కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, యువనేత వై. ధరణీధర్ రెడ్డికి, జిల్లా : కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగమ్మ, చూడి బసిరెడ్డి, ఇంద్రా రెడ్డి, జేకే ఈరన్న, రామకృష్ణ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

# కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న గుండుమల తిప్పేస్వామి

రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
మడకశిర నుంచి ఇరుముడితో వెళ్లిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శ్రీశైలం మల్లన్నకు ఇరుముడిని సమర్పించుకొని, స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని వేద పండితులచే ఆశీర్వచనాలను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అందుకొన్నారు.



శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులు





గోమాతకు దాణా అందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి
భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**లబ్దిదారులకు చెక్కులు పంపిణీ..**
**టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి..**

పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామానికి చెందిన కంపాటి పెద్ద హనుమంతుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 32,714 చెక్కును లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి నరవ రమాకాంతరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన పేదలు అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందినట్లయితే సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందజేసి ఆదుకుంటామన్నారు. ఈ పథకం పేదలకు గొప్ప వరంలాంటిదని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఏ కష్టమొచ్చినా కార్యకర్తల వెన్నంటే ఉండి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**గోనుమాను రామాంజనేయులును పరామర్శించిన నరవ..**
చిన్నకడబూరు గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న తండ్రి మల్లమ్మగారి రామాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు గురించి రామాంజనేయులును అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

**గుడిసె ఉరుకుందప్పను పరామర్శించిన నరవ..**
పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బొగ్గుల గుడిసె ఉరుకుందప్ప గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఉరుకుందప్పను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న, టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, డీలర్లు గుమ్మల ఆశన్న, పెద్ద హనుమంతు, నాయకులు దేవసహాయం, బుషిరెడ్డి, కల్లు లక్ష్మన్న, కంపాటి రాముడు తదితరులు పాల్గొన్నారు.





అనారోగ్యంతో బాధపడుతున్న రామాంజనేయులును పరామర్శించిన నరవ రమాకాంతరెడ్డి
బొగ్గుల గుడిసె ఉరుకుందప్పను పరామర్శించిన టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

# బాల్యవివాహం చేయడానికి సిద్ధపడ్డ తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
కోసిగి మండలం పరిధిలోని పల్లెపాడు గ్రామంలో బాల్యవివాహం చేయడానికి సిద్ధపడ్డ పెళ్లి కూతురు, పెళ్ళికొడుకు తల్లిదండ్రుల కు కోసిగి మండలం ఐసీడీఎస్ సూపర్వైజర్లు క్యాతాయిని, భాగ్యలక్ష్మి లు కౌన్సిలింగ్ నిర్వహించి బాల్యవివాహం అరికట్టడం జరిగింది. బాల్యవివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని, చిన్న వయస్సు లో పెళ్లిళ్లు చేయడం వలన వారి బంగారు భవిష్యత్తు గాఢాంధ కారమవుతుందని తెలిపారు.చిన్న వయస్సు పెళ్లిళ్ల వల్ల వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని వారు అన్నారు.కనుక ప్రతి ఒక్కరూ బాల్యవివాహలపై అవగాహన కలిగి ముందుకు సాగాలన్నారు.ఇందులో పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు కుటుంబ సభ్యులతోపాటు, పల్లెపాడు అంగన్వాడి కార్యకర్త రాణి, పోలీస్ ప్రతాప్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**కోసిగిలో కొత్త గర్భవతుల నమోదు వేడుకలు**
మండల కేంద్రమైన కోసిగిలోని 13 వ అంగన్వాడి కేంద్రంలో కొత్త గర్భవతుల నమోదు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రాలయం ఐ సీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ రాజేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె గర్భవతులకు బాలింతలకు టి హెచ్ ఆర్ పోషక ఆహారం గురించి తెలియ జేశారు. అలాగే సి ఎం ఓ ఆఫీస్ నుండి వచ్చే ఫోన్ కాల్స్ గురించి పిపిపి అంటే పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ గురించి తల్లులకు అవగాహన కల్పించారు. కోసిగిలో బాలవివాహాలు జరుగకుండా, జరిపించకుండా ఉండాలని తెలియ జేశారు.బాల్యవివాహల వల్ల కలిగే నష్టాలు, ఇబ్బందుల గురించి వారికి తెలియజేశారు.అనంతరం గర్భవతులకు సీమాంతం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు లుసమ్మ, హెబ్సిబారాణి వరలక్మి లు పాల్గొన్నారు.



గర్భవతులకు సీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురి కావద్దు

**ప్రశాంతంగా,**
**ప్రణాళికా బద్ధంగా చదవండి..**
**10 విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి**
**పరీక్షలపై అవగాహన..**
**ఎంఈఓ 2 హరికృష్ణ..**

బెళుగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా, ప్రశాంతంగా ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని ఎంఈఓ 2 హరికృష్ణ పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. బుధవారం ఎంఈఓ 2 హరికృష్ణ మండలంలోని గంగవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థుల ఇళ్ల వద్దకు సాయంత్రం నుంచి రాత్రి వరకు వెళ్లి పదవ తరగతి విద్యార్థులు ఎలా ప్రిపేర్ అవుతున్నారన్న దానిపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 10 చదివే విద్యార్థులతో మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలంటే మనసులో నుంచి భయం తీసేయాలన్నారు. ప్రశాంతంగా పరీక్షలకు ప్రిపేర్ కావాలని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించారు.రౌండ్ టెస్ట్ ల మార్కులను అడిగి తెలుసుకున్నారు. ఏ సబ్జెక్టులో మార్కులు తగ్గాయో, ఆ సబ్జెక్టులపై దృష్టి పెట్టాలన్నారు. ఆ సబ్జెక్టుల పైన ఎక్కువగా చదవాలని సూచించారు. కష్టపడి కాకుండా ఇష్టంతో చదివితే విజయాన్ని సాధించగలరని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. ఎంఈఓ 2 హరికృష్ణతోపాటు సిఆర్ఎమ్ టి ఎర్రిస్వామి, ఆర్ట్ మాస్టర్ మర్రిస్వామి పాల్గొన్నారు...
విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు అన్నింట విజయాలు సాధిస్తారని 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఈఓ 2 హరికృష్ణ అవగాహన కల్పించారు. సోమవారం సాయంత్రం ఎంఈఓ 2 హరికృష్ణ మండలం పరిధిలోని బ్రాహ్మణపల్లి, నరసాపురం గ్రామాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులకు విద్యార్థుల చదువు, వారి అభివృద్ధి, పబ్లిక్ పరీక్షల ప్రిపరేషన్ పై ప్రత్యేక శ్రద్ధ,పలు విషయాలపై అవగాహన కల్పించారు.పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపి తమ పని అయిపోయిందని, అంతా అయ్యవార్లే చూసుకుంటారని నిర్లక్ష్య ధోరణిలో ఉన్న తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లే పిల్లలను వ్యవసాయ పనులకు, ఇంటి పనులకు ఉంచుకుని పాఠశాలకు గైర్హాజరు చేస్తున్నారు. ముఖ్యంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న కొంతమంది తల్లిదండ్రుల విద్యార్థులను కూడా అన్ని పనులకు వాడుకుంటున్నారు. కొంతమంది తల్లిదండ్రులు విద్యార్థులు బడికి వెళ్తున్నారా లేదా అని కూడా చూడట్లేదు. ఇలాంటి ధోరణి తో గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చదువులు సన్నగిల్లుతున్నాయి.
పాఠశాలలో హాజరు శాతం తక్కువగా ఉండడంతో పాటు గైర్హాజరైన పదవ తరగతి విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులకు చదువు యొక్క ప్రాముఖ్యత, గైర్హాజాతో నష్టాలు, పదవ తరగతి విద్యార్థులకు జరిగే నష్టాల గురించి ఎంఈఓ 2 హరికృష్ణ విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుచున్నాయన్నారు.పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గర పడిందని ఈ సమయంలో పదవ తరగతి విద్యార్థులను ఏ తల్లిదండ్రులు కూడా వ్యవసాయ పనులకు, ఇంటి పనులకు ఉపయోగించుకోరాదని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులు ప్రతి రోజు పాఠశాలకు తప్పకుండా హాజరు చేయాలన్నారు. అప్పుడే మీ పిల్లలు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి, భవిష్యత్తు బంగారు బాట అవుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎంఈఓ 2 హరికృష్ణ తో పాటు సీఆర్పీ నరసింహులు వెళ్లారు...



గంగవరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు పదవ తరగతి విద్యార్థుల ఏ విధంగా చదువుతున్నారో అన్నదానిపై పరిశీలిస్తున్న ఎంఈఓ 2 హరికృష్ణ



గంగవరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు పదవ తరగతి విద్యార్థుల ఏ విధంగా చదువుతున్నారో అన్నదానిపై పరిశీలిస్తున్న ఎంఈఓ 2 హరికృష్ణ



మంటల్లో కాలిపోతున్న పశు గ్రాసం

# పశుగ్రాసం దగ్ధం రూ.1.50లక్షలు నష్టం

కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో కురువ బీరప్పకు చెందిన పశుగ్రాసం గుర్తు తెలియిన వ్యక్తులు నిప్పు పెట్టడంతో దగ్గమై పూర్తిగా కాలిపోయింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు గ్రామ శివారులోని తన సొంత స్థలం లోపశువుల మేత కోసం చుట్టు కంచె మాదిరిగా బండలు ఏర్పాటు చేసుకుని ఇటీవల 5 ట్రాక్టర్లు పశుగ్రాసం .1.50లక్షలకు రూపాయలకు కోనుగోలు చేసి నిల్వ చేసుకున్నట్లు తెలిపారు.
బుధవారం సాయంకాలం పశుగ్రాసంకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పశుగ్రాసం దగ్ధమై మంటలు వ్యాప్తిచెందాయి. చుట్టు పక్కల ప్రజలు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేక వేగంగా మంటలు వ్యాప్తి చెంది పూర్తిగా కాలి బూడిదైపోయిందని కన్నీరుమున్నీరుగా విలపించారు.. చివరికి ఫైరింజన్ గ్రామానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపు చేసిందని తెలిపారు.. పశువుల కోసం నిల్వ చేసుకున్న పశుగ్రాసం కాలిపోవడం బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బాధితుడికి నష్టపరిహారం చెల్లించి పశువులకు పశుగ్రాసం పంపిణీ చేయాలని స్థానిక ప్రజలు కోరారు.



గుండెపోటుతో మృతి చెందిన నరసప్పగారి మారయ్య

# తాతయ్య మృతి పెళ్లింట విషాదం

కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
తాతయ్య గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో పెళ్లింట విషాదఛాయలు అలుముకున్న సంఘటన కోసిగి మండలం చింతకుంట గ్రామంలో బుదవారం నాడు చోటుచేసుకుంది. కోసిగి మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు గ్రామ పెద్ద మనిషి నరసప్ప గారి మారయ్య(70). గుండెపోటుతో బుధవారం మృతి చెంద దంతో గురువారం .నాడు కోసిగి మండలం పల్లెపాడు గ్రామంలో సొంత మనవడి వివాహం జరుగవలసి ఉండగా తాతయ్య మృతితో పెళ్లింట విషాదఛాయలు అలుముకున్నాయి.మనుమడు పెళ్లి కోసమని ఆదోనికి వెళ్లి వెండి కడియాలు తీసుకొని చింతకుంట గ్రామానికి ఆటోలో వెళుతుండగా కోసిగి రంగప్ప సమీపంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ప్రథమ చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆర్ఎంపీ డాక్టర్ తెలిపినట్లు తెలిసింది. మృతునికి దాదాపు 25 ఎకరాలు భూమి కలదు ఇందులో ఒక 10 ఎకరాలు ఉల్లిగడ్డ ఐదు ఎకరాలు మెరుపు వేరుశనగత ఇతర పంటలు వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి ఐదు మంది కుమారులు ముగ్గురు కూతుర్లు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.మారేయ్య ఆకస్మికంగా మృతి చెందంతో విషయం తెలుసుకున్న పలువురు టీడీపీ నాయకులు దిగ్భ్రాంతి వెక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.టీడీపీ పార్టీ మంచి నాయకుణ్ణి కోల్పోయిందని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నట్లు తెలిపారు.



విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనాన్ని ఆరగిస్తున్న ఎంఈఓ శ్రీధర్

# దొమ్మరాహట్టి పాఠశాల తనిఖీ

**ఎం.ఇ.ఓ శ్రీధర్**

రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 18 :
మండలంలోని దొమ్మరాహట్టి ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎం ఇ ఓ శ్రీధర్ తనిఖీ చేసారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి రుచి చూసారు.అలాగే పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు , ఎఫ్ ఎ -4 ఎగ్జామ్స్ బుక్లేట్స్ , కరెక్షన్ ,పిల్లల వర్కుబుక్స్ లను పరిశీలించారు.జి ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల యాక్షన్ ప్లాన్ ను ప్రణాళిక బద్ధం గా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా మండలం లోని అన్ని పాఠశాలలు విద్యార్థులను మార్చి 15 నాటికి జి ఎఫ్ ఎల్ ఎన్ పోస్ట్ సర్వే కి సన్నద్ధం చేయాలని సూచించారు.



విద్యార్థుల వర్క్ బుక్‌లను తనిఖీ చేస్తున్న ఎంఈఓ



సీయం సహాయనిది చెక్కులు అందజేస్తూన్న నేతలు

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత


**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండలంలోని 89 పెద్దూరు,ననియాల తాండలో సీఎం సహాయనిధి చెక్కులను టిడిపి పార్టీ కార్యదర్శి కామరాజు నాయక్ లబ్ధిదారులకు అందజేశారు. బుధవారం గ్రామానికి చెందిన పార్వతమ్మ 24 వేలు, శివకుమార్ 3 లక్షల 15వేలు, శోభ రెండు లక్షలు చెక్కులను అందజేశారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ నిరుపేదలకు భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కొ డైరెక్టర్ మనోహర్, నేతలు నాగభూషణం, గజేంద్ర, కుమార్ నాయక్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి

## మామిడి రైతులకు అవగాహన సదస్సు

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండలంలోని రాజుపేట గ్రామం వద్ద మామిడి రైతులకు అవగాహన సదస్సు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాస్త్రవేత్త శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పూత దశ నుంచి కాయ కోత వరకు చేపట్టాల్సిన యాజమాన్యం పద్ధతులపై వివరించారు. వాతావరణం లో వేడి పెరగడం వలన నల్ల తామర ఉధృతి పూతలో దీనికోసం రైతులు నీటి తడి అందించాలన్నారు. పసుపు, నీలిరంగు జిగురు అట్టలు తప్పనిసరిగా చెట్టుకి కట్టాలన్నారు. మామిడి కవర్లు 50 శాతం రాయితీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, నేతలు చిన్నకృష్ణ, చలపతి, ఉమాపతి, కృష్ణారెడ్డి, అల్లి శీన,బాలరాజు, మంజునాథ్, హార్టికల్చర్ ఏడి పల్లవి డింపు ప్రియ, అధికారులు సుమన్, రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## కనిపించిన నెలవంక

*నేటి నుంచి రంజాన్ దీక్షలు ప్రారంభం.*

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
దేశవ్యాప్తంగా బుధవారం నెలవంక కనిపించిన నేపథ్యంలో గురువారం నుంచి రంజాన్ నెల ప్రారంభ కానుంది. బుధవారం యాడికి మండలంలో యాడికి రాయలచెరువు వేములపాడు తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు బుధవారం సాయంకాలం నెలవంక చూసిన వెంటనే మసీదులలో రంజాన్ పవిత్రమాసం గురువారం నుండి ప్రారంభమవనుంది అని తెలిపారు. దేశంలోని అన్నీ ప్రాంతాల్లో నెలవంక కనిపించడంతో రేపటి నుంచి ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టనున్నారు. కాగా, రోజా పాటించే ముస్లింలు నమాజ్ కుమొదటిప్రాధాన్యతనిస్తారు. నమాజ్ కోసం అన్ని మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు నెలరోజులపాటు రి సహరి నుంచి ఇఫ్తార్ వరకు ఉపవాసదీక్షలు పాటిస్తారు. రోజుకు ఐదుపూటల నమాజు చేస్తారు. తరావే ప్రత్యేక నమాజులో ఖురాన్ పఠనం చేస్తారు. చిన్న పెద్ద మహిళలు అందరూ భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు నెలరోజులు ఉంటారు. ఈ సందర్భంగా జామియా మసీద్ రంజాన్ సెహరి రంజాన్ మాసం మొదటి రోజు శుక్రవారం తెల్లవారుజామున నుండి ఈద్ -ఉల్-ఫితర్ రోజు వరకు తెల్లవారుజామున సెహరి కొరకు జామియా మసీదులో భోజన వసతి కలదు పురుషులకు మసీదు కాంపౌండ్ నందు మరియు స్త్రీల కొరకు ముస్తఫా ఖాదర్ వలీ దర్గా కాంపౌండ్ నందు సేహరి ఏర్పాటు చేయడం జరుగుతుంది సెహరి సమయం ఉదయం 4:00 నుండి 5:00 గంటల వరకు కావున ముస్లిం సోదర సోదరీమణులు ఈ సదవకాశానీ వినియోగించుకోవాలని మనవి జామియా మసీద్ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

*మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్..*

**బెళుగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ ను పంట సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

మండలం వ్యాప్తంగా ఉన్న మొత్తము 11349 మంది రైతులకు గాను ఇప్పటివరకు 7565 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మండలం వ్యాప్తంగా 3784 మంది రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందని తెలిపారు.

# వేడుకగా శ్రీముఖలింగం చక్రతీర్థం

### భక్త జన సంద్రం ..

**ఎల్ఎస్ పేట (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగేశ్వర స్వామి చక్రతీర్థ స్నానం భక్త జనసంద్రంగా మారింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో తుది ఘట్టం చక్ర తీర్థ స్నానం పాడ్యమి ఘడియల్లో నిర్వహిస్తారు.బుధ వారం స్వామివారిని ఆలయం యందు ప్రత్యేక పూజలు నిర్వహించి పోలీసు బందోబస్తు, మంగళ వాయిద్యాలతో పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను నంది వాహనంపై ఉత్తర దిశకు ఊరేగింపుగా మండలంలోని మిరియాపల్లి గ్రామం వంశధార నదీ తీర తీర్థ ఘట్టానికి తీసుకువచ్చారు. భక్తులు రద్దీ దృష్ట్యా పోలీసు శాఖ ముందస్తుగా ఏర్పాటు చేసిన బారికేడ్లను ప్రత్యేక మార్గాలు ద్వారా స్వామివారిని చక్ర తీర్థ స్నానంకు తీసుకు వచ్చి పందిట్లో పూజలు నిర్వహించారు. అనంతరం వంశధార నదిలో చక్రతీర్థ స్నానం ఆచరించారు. ఈ సమయంలో లక్షలాది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని ఓం నమః శివాయ హర మహాదేవ శివ శంభో శంకర



చక్రతీర్థంలో పాల్గొన్న భక్తులు



స్వామివారిని చక్రతీర్థానికి తరలిస్తున్న దృశ్యం

శివనామస్మరణతో నదిలో స్నానాలు చేశారు. ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం వలన ప్రతీ ఏడాది చక్ర స్నానం కు భక్తులు పెరుగుతున్నారు.తెలంగాణ, ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చారు.భక్త జన సందోహం తో నదీ నిండిపోయింది. యాత్రికులు వివిధ మార్గాల గ్రామాల్లో గుండా తరలివచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా100 సీసీ కెమెరాలు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దబ్బపాడు, మిరియాపల్లి , పెద్ద కోట గ్రామాల్లో అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఇందిరా నగర్ కాలనీ జంక్షన్ వద్ద బంగారమ్మ తల్లి చారిటబుల్ ట్రస్ట్ అద్యక్షుడు పాండురంగ నాథ రాజు ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు మండలంలోని లక్ష్మీనర్సుపేట, మిరియాపల్లి,దబ్బపాడు గ్రామాలకు బస్సులు నడపకపోవడం ప్రయివేటు వాహనాల పై యాత్రికులు అధిక చార్జీలు చెల్లించి ప్రయాణించిన పరిస్థితులు నెలకొన్నాయి. లక్ష్మీనర్సుపేట గ్రామం గుండా ప్రయాణించిన బారీ వాహనాలను పోలీసులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థల మైదానం లో నిలుపుదల చేశారు.

# మనసున్న మారాజు విశ్రాంత డివైఈవో మల్లారెడ్డి

### ఆశ్రయ అనాథాశ్రమానికి సరుకుల రూపంలో వితరణ.. అభినందించిన సహచర బృందం..

**బెళుగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
విశ్రాంత డివైఈవో మల్లారెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. పదవీ విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు అందిచిన నగదును ఆశ్రయ అనాథాశ్రమానికి సరుకుల రూపంలో అందచేశారు. డివైఈవోగా పనిచేసిన మల్లారెడ్డి ఇటీవల బెళుగుప్పలో ఉద్యోగ విరమణ పొందారు. అయితే గుత్తి డివిజన్ లోని ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ పొందిన మల్లారెడ్డికి ఆర్థిక రూపేనా బహుమానం అందించేందుకు ప్రయత్నించగా దాన్ని సున్నితంగా తిరస్కరించి ఆ మొత్తానికి కిరాణా సామాగ్రిని తీయించి డీఈవో ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో కాట్నే కాలువలోని ఆశ్రయ అనాథాశ్రమం కు అందించి పెద్ద మనస్సును చాటుకున్నారు.
గుత్తి ఉప విద్యాశాఖ అధికారి పాటిల్ మల్లారెడ్డి జనవరి 31 2026న బెళుగుప్పలో ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా గుత్తి డివిజన్ ప్రధాన ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో ఆయనకు బహుమతిని ఇవ్వగా దానిని సున్నితంగా తిరస్కరించి, తనకు ఇచ్చే ఆ బహుమతి విలువను ఏదైనా అనాథ శరణాలయానికి ఇవ్వవలసిందిగా సూచన చెయ్యగా వారి సూచన మేరకు 40 వేల విలువైన కిరాణా సామాగ్రిని అనంతపురం



ఆశ్రయ ఆశ్రమానిక కిరాణా సరుకులు అందిస్తున్న దృశ్యం

సమీపంలోని కాట్నే కాలువ గ్రామంలో ఉన్న ఆశ్రయ అనాధ శరణాలయానికి బుధవారం కిరాణా సామాగ్రిని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో మల్లారెడ్డి చేతుల మీదుగా ఆశ్రయ అనాధ శరణాలయం నిర్వాహకులు కృష్ణారెడ్డి, దేవిఅమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో సూపరిండెంట్ ఆదినారాయణ, ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి,గుత్తి డివిజన్ అధ్యక్షులు సుంకన్న,శంకర్ రెడ్డి, అదిశేషయ్య,డేనియల్, వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయులు, గుత్తి డివిజన్ సిసి మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని నాగేపల్లి విద్యార్థుల ధర్నా

**కనేకల్ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండల పరిధిలోని నాగేపల్లి గ్రామానికి చెందిన దాదాపు 80 మంది విద్యార్థులు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బుధవారం మాల్యం గ్రామం వద్ద ధర్నా నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు తమ న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నా నిర్వహించారు. 2 సంవత్సరాలుగా మేము చదువుల నిమిత్తం నాగేపల్లి నుండి మాల్యం గ్రామానికి వెళు న్నామని, గతంలో నాగేపల్లి గ్రామానికి ఉదయం సక్రమంగా బస్సు సౌకర్యం ఉండేదని, కానీ ప్రస్తుతం బస్సు రావడం లేదన్నారు. దీంత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తపరిచారు.
ఉదయం నాగేపల్లి గ్రామానికి 8:30 గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా సాయంత్రం గ్రామం నుండి నాగేపల్లికి సాయంత్రం 4:30 గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. హెచ్ఎల్సి కెనాల్ మీదుగా 6 కిలోమీటర్లు నడుచుకుంటూ, లేదా ఆటోలు పట్టుకుని ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాలకు వెళ్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది



ఆర్టీసీ బస్సు ముందు ధర్నా నిర్వహిస్తున్న నాగేపల్లి విద్యార్థులు

విద్యార్థినులు ఈ సమస్య కారణంగా చదువు మానుకోవాలని కూడా ఆలోచించే పరిస్థితి ఏర్పడిందన్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఆర్టీసీ డిఎం ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు. వెంటనే బస్సు సౌకర్యం కల్పించకపోతే, విద్యార్థులందరూ కలిసి ఆర్టీసీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు.



వినతిపత్రం అందిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు

## స్వర్ణ గ్రామ సర్వే నుండి మినహాయింపు ఇవ్వండి

*గ్రామ రెవెన్యూ అధికారుల విన్నపం..*

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
ప్రస్తుతం జరుగుతున్న స్వర్ణ గ్రామ సర్వే నుండి తమను మినహాయించాలని విఆర్ఓలు డిప్యూటీ తహసీల్దార్ వరద కిషోర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సర్వేపై రెవిన్యూ సిబ్బందికి మినహాయింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని, జిల్లా జి.ఎస్ డబ్ల్యూ అధికారికి, సంబంధిత మండల అధికారులకు ఆదేశాలు ఇచ్చినా అమలు పరచడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు డిడివోలుగా డిజిటల్ అసిస్టెంట్ లాగిన్‌లో కేటాయించిన కొన్ని క్లస్టర్లు మాత్రమే నామమాత్రంగా చేసుకుంటూ వెళ్తున్నారని వారు అన్నారు. సచివాలయం సిబ్బంది చేస్తున్న నిర్లక్ష్యానికి మాకు మెమోలు ఇవ్వడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామాల్లో రెవిన్యూ పరంగా పలు బాధ్యతలు మాకు ఉన్న అదనపు ఈ బాధ్యతను కేటాయించడం సరికాదన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ బాధ్యతల నుండి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు.

## బీసీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

*లిమాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ..*

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**



కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. 2026-27 సంవత్సరానికి బీసీల సంక్షేమానికి 51,021 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందన్నారు. చేనేత కార్మికులు ,నాయి బ్రాహ్మణ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తోందన్నారు. మద్యం షాపుల్లో కల్లుగీత కార్మికులకు, మైనింగ్ వడ్డెరలకు రిజర్వేషన్లు, మత్స్యకార భరోసా, ఆటో డ్రైవర్ల సేవ తదితర పథకాలు అమలు చేశారన్నారు. స్వర్ణాంధ విజన్ 2047 నాటికి సమగ్ర అభివృద్ధి విధానాన్ని ప్రారంభిస్తుందన్నారు. విశాఖ అమరావతి ,తిరుపతి, ప్రాంతాలను రాష్ట్రానికే కీలక గ్రోత్ ఇంజన్ గా గుర్తించిందని, విశాఖ ఎకనామిక్ రీజియన్ లో మెట్రో రైలు తో సహా 2800 కోట్ల తో ప్రాజెక్టులను ప్రతిపాదించిందన్నారు. రాయలసీమ గ్లోబల్ ఆర్టికల్చర్ 3000 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగింది. పది జిల్లాల్లో 2030 నాటికి ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని 8.45 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు పెంచనుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలల్లో ముందుకు తీసుకెళ్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3,22,205 కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అధ్యక్షుల నియామకం

*బెళుగుప్ప సొసైటీకి కంచిరాముడు..*
*ఆవులెన్న సొసైటీకి రామాసాగరం నారాయణస్వామి...*

**బెళుగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
బెళుగుప్ప మండలంలోని బెళుగుప్ప, ఆవులెన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రభుత్వం అధ్యక్షుల నియామకం చేపట్టింది. బెళుగుప్ప ప్రాథమిక సహకార సంఘం (సొసైటీ )అధ్యక్షులు గా బెళుగుప్ప మాజీ ఎంపీటీసీ బోయ కంచిరాముడు, ఆవులెన్న ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గా రామాసాగరం నారాయణ స్వామి తో పాటు పర్సన్లు కూడా ప్రభుత్వం నియమించినట్లు ఆదేశాలు వచ్చాయని సీఈఓ లు పాండురంగ,మల్లికార్జున. బుధవారం తెలిపారు ఆవులెన్నకు రామసాగరం కు చెందిన నారాయణ స్వామి అధ్యక్షులు గా పర్సన్ లు గా జీడిపల్లి ఉమాదేవి. గుండ్లపల్లి ఓబులేశు లు బెళుగుప్పసంఘం కు బెళుగుప్ప కు చెందిన మాజీ టీడీపీ ఎంపీటీసీ కంచిరాముడు, పర్సన్లు గా బెళుగుప్ప తాండ లక్ష్మి బాయి. బెళుగుప్ప ఈశ్వరప్ప లను నియమించించింది. పార్టీకోసం కష్టపడిన వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య లు హర్షం వ్యక్తం చేశారు. పయ్యావుల సోదరులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,సోదరుడు జిల్లా టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులకు నూతన కమిటీ అధ్యక్షులు, పర్సన్ లు కృతజ్ఞతలు తెలిపారు.



బెళుగుప్ప సహకార సంఘం అధ్యక్షులు బోయ కంచిరాముడు..



ఆవులెన్న సహకార సంఘం అధ్యక్షులు నారాయణ స్వామి..



అశ్వ వాహనంపై శివపార్వతుల గ్రామోత్సవం

# ఆదిదంపతులకు అశ్వవాహన సేవ

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం నాడు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారు అశ్వవాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజలను అర్చక స్వాములు శాస్త్రానుసారంగా నిర్వహించారు తరువాత ఆలయ ఉత్సవం నిర్వహించారు.

**పుష్పోత్సవం - శయనోత్సవం..**

బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం



ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న అర్చక స్వాములు .

జరిపించారు. ఈ పుష్పోత్సవంలో శ్రీ స్వామిఅమ్మవార్లను పసుపు చేమంతి, తెలుపు, చేమంతి, నీలం చేమంతి నందివర్ధనం, గరుడవర్ధనం, ఎర్రగన్నేరు,




పూజకు వినియోగించిన రకరకాల పుష్పాలు

తెల్లగన్నేరు, మందారం, ఎర్ర ఆస్టర్, నీలం ఆస్టర్, కాగడాలు, మల్లెలు, కనకాంబరాలు, ఎర్రగులాబిలు, పసుపు గులాబీలు, బహువర్ణ గులాబీ, ఊదా గులాబి మొదలైన 21 రకాలకుపైగా పుష్పాలతో విశేషంగా అర్చించి తరువాత శ్రీస్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవను నిర్వహించి శయనోత్సవం జరిపించారు. ఈ విశేష కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చక వేద పండితులు పాల్గొన్నారు







పూజలందుకున్న ఉత్సవమూర్తులు. కళాకారుల విన్యాసాలు



మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు

# 20 సబ్ స్టేషన్లకు 1200 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలి

*మంత్రి గొట్టిపాటి రవికుమార్ వినతించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు*

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ని మడకశిర శాసనసభ్యులు ఎం. ఎస్.రాజు, బుధవారం కలిసారు. నియోజకవర్గంలో ప్రజలు లో-వోల్టేజీ సమస్యతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న కారణంగా 20 చోట్ల 33/11 కేవీ సబ్ స్టేషన్ లను మంజూరు చేయించాలని అందులో మొదటి విడతగా మడకశిర మండలంలోని ఆమిదాలగొంది, కళ్ళుమరి, గుడిబండ మండలంలోని గుడిబండ మండల కేంద్రం, ఎస్.రాయపురం, రాళ్లపల్లి రొళ్ళ మండలంలోని హెుట్టెబెట్ట, ఎం.రాయపురం, కాకి, ఆగళి మండలంలోని గాయత్రి కాలనీ, ఆలుడి, ఆర్.జి.పల్లి, కోడిపల్లి మరియు అమరాపురం మండలంలోని నిద్ర గట్ట గ్రామాలలో త్వరితగతిన సబ్ స్టేషన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విన్నవించారు. అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ల కోసం డబ్బులు చెల్లించి నిరీక్షిస్తున్న కారణంగా మడకశిర మండలానికి 240, గుడిబండ మండలానికి 250, అమలాపురం మండలానికి 230, రొళ్ల మండలానికి 230, అగలి మండలానికి 250 చొప్పున మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 1200 ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేసేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని మంత్రి ని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరలో ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ చేపడతామని అదేవిధంగా సబ్ స్టేషన్ ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు తెలిపారు.

# నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*ఎస్సై సోమశేఖర్..*

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 18 ::**
సమాజంలో పెరుగుతున్న నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నేరాల నివారణ, సామాజిక భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం ఎస్సై సోమశేఖర్ తన సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో ముఖాముఖి నిర్వహించి, సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సామాజిక సమస్యలు,పోక్సో చట్టంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మైనర్లపై జరుగుతున్న అకృత్యాల విషయంలో తల్లిదండ్రులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వేధింపులు ఎదురైతే ఆలస్యం చేయకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని పేర్కొంటూ, గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయరాదని, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రోడ్డు భద్రత అంశంపై మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. అతివేగం ప్రమాదాలకు కారణమవుతుందని వివరించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించిన ఎస్సై, కాలనీల్లోని ప్రధాన కూడళ్లు, రహదారుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇది నేరాలను అరికట్టడంలో కీలకంగా ఉంటుందని చెప్పారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, నేర రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ సోమశేఖర్

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు తొలగించాలి

*మంత్రి గొట్టిపాటికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు విజ్ఞప్తి..*
*- తక్షణ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి ఆదేశాలు...*

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మడకశిర నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు కోరారు. కాలనీల్లో అత్యధికంగా పేదవారు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఉన్నారని వివరించారు. డిస్కాములు వసూలు చేసే షిఫ్టింగ్ ఛార్జీలను పేదవారు భరించలేరని, ప్రభుత్వమే ప్రత్యేకంగా జోక్యం చేసుకుని ఈ పనులను ప్రభుత్వ ఖర్చుతో చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో హైటెన్షన్ విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదాలు జరిగాయని మంత్రికి తెలిపారు. మడకశిర నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై నుండి వెళ్లే పాత 11కేవీ, 33కేవీ లైన్లపై ప్రత్యేక సర్వే చేయాలని, అవసరమైన ప్రదేశాల్లో ప్రభుత్వ నిధులతో పాత విద్యుత్ స్థంభాలు, విద్యుత్ తీగలను తక్షణమే మార్చేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ మేరకు సమస్యకు సంబంధించిన వినతిపత్రాన్ని అందించారు. వినతిపత్రాన్ని పరిశీలించిన మంత్రి తక్షణ చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో దశాబ్ధాల తరబడి మడకశిర నియోజకవర్గంలో పేరుకుపోయిన దీర్ఘకాల సమస్యకు పరిష్కార మార్గం ఏర్పడనుంది. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ప్రత్యేక దృష్టి, పేదవారి సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల ఫలితంగా మడకశిర ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు

# రైతులు ఫార్మా రిజిస్ట్రేషన్ రికార్డులో నమోదు చేసుకోవాలి

**వ్యవసాయాధికారి నాగరాజు..**

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయ అధికారి నాగరాజు రైతులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా బుధవారం కోడిపల్లి, ఇరిగేపల్లి, ఇనగలూరు గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రీ మరియు యూరియా వాడకం,ఈ పంట నమోదు, ఏపీ ఎయిమ్స్,పాడిపంటలు, ఉబరైజషన్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలో దాదాపు పదివేల మంది రైతులు ఉంటే ఇప్పటిదాకా 5115 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవడం జరిగిందని,అలాగే పిఎం కిసాన్ లబ్ధి పొందుతూ ఇంకా ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు 1050 కి పైగా మంది ఉన్నారని వారందరూ కూడా అర్హత ఉన్నట్లయితే వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పెండింగ్ ఉన్న రైతుల వివరాలు రైతు సేవా కేంద్రం దగ్గర అందుబాటులో ఉన్నాయని, మిగతా భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి వాళ్ళ పట్టాదారు పాసుపుస్తకం, 1 బి ,ఆధార్ కార్డు, మరియు ఆధార్ కార్డు కి లింక్ అయిన ఫోన్ నెంబర్ ఉండే ఫోన్ తీసుకొని వెళ్లి ఆధార్ ఓటిపి లేదా బయోమెట్రిక్ ద్వారా కానీ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్నట్లయితే రైతుకు 11 సంఖ్యలు



రైతులకు ఈ పంట నమోదుపై అవగాహన కల్పిస్తున్న రైతు సేవా కేంద్రం సిబ్బంది

ఉన్నటువంటి విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది ఇది రాబోయే రోజులలో పిఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పడాలన్నా మరియు రైతులకు సంబంధించినటువంటి ఎరువులు,విత్తనాలు, పంట నమోదు, యంత్ర పరికరాలు బ్యాంకు ఋణాలు, మరియు అన్ని రకాల రైతుల ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే ఇది కచ్చితంగా ఉండాలి కాబట్టి పెండింగ్ ఉన్న రైతులందరూ కూడా త్వరగా నమోదు చేసుకోవాల్సిందిగా, అలాగే ఇప్పటిదాకా మండలంలో 90 శాతం ఈ పంట నమోదు అయిందని మిగతా రైతులు మూడు రోజులలోపు పంట నమోదు చేసుకోవాలని, ఏపీ ఎయిమ్స్ యాప్, పాడిపంటలు మాసపత్రిక మరియు పాడిపంటలు యూట్యూబ్ ఛానల్, ఉబరైజేషన్ యొక్క ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేసి, రాగి, వేరుశనగ పొలాలను రైతులతో కలిసి సందర్శించి యూరియా మరియు మిగతా ఎరువుల వాడకాన్ని తగ్గించి అవసరమైన వరకు మాత్రమే వాడుతూ జీవన ఎరువులు ఘన, ద్రవ జీవమృతాలు ఉపయోగించి పెట్టుబడిని తగ్గించుకుని,అధిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి నాగరాజు



మాట్లాడుతున్న ఏ.పి.ఎం.ఐ.పి. డైరెక్టర్ సుదర్శన్

# బిందు సేద్య పరికరాలతో నీటి ఆదా

**ఏ.పీ. ఎం. ఐ. పి. డైరెక్టర్ సుదర్శన్.**

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
రైతులు బోరు బావుల కింద సాగు చేసిన పంటలను బిందు సేద్య పరికరాలు వాడడం ద్వారా నీటి ఆదాతో పాటు మంచి దిగుబడి పొందవచ్చని శ్రీ సత్య సాయి జిల్లా ఏ.పీ.ఎం.ఐ.పి డైరెక్టర్ సుదర్శన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతి వనంలో అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ ,ఎస్టీ, బీసీ .మైనార్టీ రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా ఏ.పి.ఎం.ఐ.పి. డైరెక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు బిందు సేద్య పరికరాలు స్ప్రింకర్లు తదితర వాటిని వాడటం వల్ల తక్కువ నీటితో అధిక విస్తీర్ణంతో పంటలను సాగు చేయ వచ్చునారు. నూతన సాంకేతిక పద్ధతులను అలవర్చుడం ద్వారా అధిక దిగుబడి అధిక ఆదాయం పొందవచ్చు అన్నారు. అదేవిధంగా రైతులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ ,ఎ.మ్.ఐ. ఏ.వో నరసింహప్ప, ఆటో ఫార్మర్స్ ఇండస్ట్రియల్ ఫారం టెక్ అధికారి జయరాం,స్మృతి వనం గౌరవ అధ్యక్షులు నారాయణ, జయ కుమార్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినులు

# జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థినులు

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండల పరిధిలో గౌడన కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి సూపర్ 60 పరీక్షలకు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు డివిజన్ స్థాయిలో జరిగిన 60 పరీక్షల్లో పాల్గొన్నారని అందులో వర్షిని పంకజ, అమూల్య, మధుమతి,, అర్చన, వైష్ణవి, అక్షర లికితలు మంచి ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

# పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు యోగ

**ఎస్టీ బాలుర ఆశ్రమ స్కూల్లో ఉత్సాహంగా యోగా శిక్షణ..**

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
పరీక్షల సమయం దగ్గరపడుతున్న వేళ విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు నల్లమాడలోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక యోగ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆలోచనా విధానాన్ని అలవాటు చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుట్టపర్తిలోని శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ లో యోగ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో విద్యార్థులకు ప్రాణాయామం, ధ్యానం, సూర్యనమస్కారాలు తదితర యోగాసనాలను ప్రాయోగికంగా చూపించారు. యోగ సాధన ద్వారా శ్వాసక్రియ మెరుగుపడటంతో పాటు మనసు ప్రశాంతంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి పెట్టగలమని ఆయన వివరించారు. పరీక్షల సమయంలో కలిగే భయం, ఆందోళనలను అధిగమించేందుకు రోజుకు కనీసం అరగంట యోగాభ్యాసం చేయాలని సూచించారు. యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాక జీవన విధానమని పేర్కొంటూ, సమయపాలన, క్రమశిక్షణ, ఆత్మ నియంత్రణ వంటి గుణాలు యోగ ద్వారా అలవడతాయని చెప్పారు. శారీరక



యోగా నిర్వహిస్తున్న దృశ్యం

దృఢత్వం పెరగడంతో పాటు జ్ఞాపకశక్తి మెరుగుపడటానికి యోగ ఎంతో ఉపయోగకరమని వివరించారు. విద్యార్థులు కూడా ఆసక్తిగా పాల్గొని యోగాసనాలను అభ్యసించారు..భవిష్యత్తులోనూ పాఠశాలలో నిరంతర యోగాభ్యాసాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని ప్రధానోపాధ్యాయుడు సతీష్ తెలిపారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు యోగ దోహదపడుతుందనీ ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ స్కూల్ వార్డెన్ సత్యనారాయణ, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంటు ఫ్యాక్టరీలో తనిఖీలు

*రెండు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు..*
*తీగ లాగితే కదలిన డొంక*
*బయట పడ్డ గంధపు చెక్కల స్మగ్లింగ్*

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
రొళ్ల చెరువు వెనకాల ఉన్న సెంటు ఫ్యాక్టరీని కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా సండూర్ నార్త్ అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ మంజునాథ్ నేతృత్వంలో పెనుకొండ అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. కర్ణాటక ప్రాంతంలో కిరణ్ కుమార్,లోకేష్ నాయ ు దొంగలించిన గంధపు చెక్కలను రోళ్ల సెంటు ఫ్యాక్టరీలో విక్రయించామని తెలుపడంతో ఆ దిశగా బుధవారం స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ గౌతమి తో కలిసి ఫ్యాక్టరీలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సెంట్ ప్యాకేటరిలో అక్రమంగా నిల్వ ఉంచిన 173 కిలోల గంధపు చెక్కలను సీజ్ చేశారు. అలాగే ఇటీవల 105 కిలోల గంధపు చెక్కలను రూ.2.50 లక్షలకు ఫ్యాక్టరీకి తీసుకొచ్చి అక్రమంగా విక్రయించిన కిరణ్



సెంటు ఫ్యాక్టరీలో తనిఖీ చేస్తున్న అటవీ శాఖ అధికారులు



గంధపు చెక్కలు విక్రయించిన దొంగలను అరెస్టు చేసిన అధికారులు

కుమార్,లోకేష్ నాయక్ ను దావణగేర టోల్ గెట్ వద్ద అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలొ తహసీల్దార్ చంద్రశేఖర్,ఎస్ఐ గౌతమి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చాప్లానాయక్,బిట్ ఆఫీసర్ సంజీవరాయుడు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప వీఆర్వో ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామి సిడిమాను ఉత్సవం

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 18 :**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సిడిమాను ఉత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సిద్దేశ్వర స్వామికి అభిషేకం, రుద్రాభిషేకం ,విశేష పూజలు నిర్వహించారు. శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని సిడిమాను ఉత్సవము వద్దకు తీసుకుని వచ్చి గాలి గోపురం వద్ద కూర్చోబెట్టి అక్కడ ప్రత్యేకంగా పూజలు చేశారు. సిడి మానుకు భక్తులు వేలాడుతూ మూడు చుట్లు తిరిగారు. ఇలా చేయడం వల్ల పెళ్లిళ్లు కానీ వారికి పెళ్లిళ్లు జరుగుతాయని, సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని, రోగాలు నయం అవుతాయని, భక్తుల యొక్క నమ్మకం,,అందువల్ల సిడి మాను ఎక్కి మొక్కుబడులు తీర్చుకున్నారు. సిడిమాను ఉత్సవములో శ్రీ సిద్దేశ్వర స్వామి కి ప్రత్యేకంగా భక్తులు పూజలు నిర్వహించి చుట్టుప్రక్కల గ్రామాలనుండి కర్ణాటక ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు అన్నదానం చిన్న రథోత్సవం, పెద్ద రథోత్సవం, మూడు రోజులు భక్తులకు పెద్ద ఎత్తున. కర్ణాటక, బెంగళూరు, మంగళూరు, వాసులు విజయలక్ష్మి కుటుంబీకులు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. అన్నదానం నిర్వహించడం భక్తులకు ఎంతో మేలు జరుగుతుంది. శ్రీ సిద్దేశ్వర స్వామి సిడిమాను ఉత్సవాలకు పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు సి.ఐ. రాజ్ కుమార్ ,ఎస్సై వలి భాష గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.రేపు శ్రీ సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవం హేమావతి లో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రేపు గురువారం చిన్న రథోత్సవం కార్యక్రమం అతి వైభవంగా జరుగుతుందని ఉత్సవ కమిటీ అధ్యక్షులు కరే గౌడ, ఈ.వో. నరసింహారాజు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడును తీర్చుకోవాలని వారు కోరారు..



శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవమూర్తిని మేళతాళాలతో బయటకు తీసుకుని వస్తున్న దృశ్యం



వెండి అలంకరణలో శ్రీ సిద్దేశ్వర స్వామి



గాలిగోపురం వద్ద శ్రీ సిద్దేశ్వర స్వామిని ఆశీనులను చేసిన దృశ్యం





భక్తులు సిడిమాను ఎక్కి తిరిగి మొక్కుబడులు తీర్చుకుంటున్న దృశ్యం. సిడిమాను ఉత్సవ ఏర్పాట్లు చేస్తున్న భక్తులు. సిడి మాను ఉత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న సి.ఐ. రాజ్ కుమార్ ,ఎస్సై వలీ బాష



## చాలాకాలం రుచి,వాసన శక్తి కోల్పోయా

తన అనారోగ్యంపై మమ్ముట్టి తొలిసారి వివరణ

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించాడు. గత ఏడాది జూన్ సమయంలో ఆయన అనారోగ్యానికి గురై దాదాపు నాలుగు నెలల పాటు సినిమాలకు విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. తాను చాలా కాలం పాటు రుచి, వాసన చూసే శక్తిని కోల్పోయానని, ఇప్పుడి ప్పుడే నెమ్మదిగా ఆ ఇంద్రియ జ్ఞానాన్ని తిరిగి పొందుతున్నానని తెలిపారు. కంటి చూపు, వినికిడితో పాటు శ్వాస తీసుకునేటప్పుడు వాసనను గుర్తించగలగడం కూడా ఒక గొప్ప వరమని, అటువంటి సామర్థ్యాలను కోల్పోయినప్పుడే వాటి విలువ అర్థమవుతుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ముఖ్యంగా వినికిడి శక్తి లేని వారి బాధ వర్ణనాతీతమని, మనం ఇతరుల గొంతును వినగలుగుతున్నాం కాబట్టే వారిని మెల్లగా మాట్లాడమని అడగగలమని, కానీ ఆ సామర్థ్యం లేని వారికి శబ్దాల మధ్య తేడా తెలియదని పేర్కొన్నారు. ప్రస్తుతం మమ్ముట్టి పూర్తి ఆరోగ్యంతో తిరిగి షూటింగ్‌లలో బిజీ అయ్యారు. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బ్జడెట్ చిత్రం 'పేట్రియాట్'. ఈ సినిమా కోసం మమ్ముట్టి ఇటీవలే డబ్బింగ్ పనులను కూడా పూర్తి చేశారు. ఈ సినిమా మలయాళ చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలవనుంది. ఎందుకంటే సుమారు 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్ కలిసి పూర్తిస్థాయి పాత్రల్లో స్క్రీన్‌ను పంచుకుంటున్నారు. వీరిద్దరితో పాటు విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. నయనతార, కుంచాకో బోబన్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## నాకు శక్తి, ప్రేరణ అన్నీ సురేఖనే



మెగాస్టార్ చిరంజీవి తన సతీమణి సురేఖ పుట్టినరోజు మరియు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నారు. తన సినీ ప్రయాణంలోనే కాకుండా, జీవిత ప్రయాణంలోనూ తనకు అండగా నిలిచిన సురేఖపై తనకున్న అపారమైన ప్రేమాభిమానాలను ఆయన ఈ సందర్భంగా చాటుకున్నారు. 1980 ఫిబ్రవరి 20న వివాహం చేసుకున్న ఈ జంట త్వరలోనే 46వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోనుండగా, సురేఖ తన విజయాల వెనుక ఉన్న అసలు శక్తి అని చిరంజీవి కొనియాడారు. తన ప్రతి అడుగులో వెంట నడిచిన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె తమ కుటుంబానికి కేంద్రబిందువని, అందరినీ ప్రేమానురాగాలతో ఒక్కటిగా ఉంచే శక్తి ఆమెకే ఉందని చిరంజీవి పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులను సొంతవారిగా భావించి, తల్లిదండ్రులకు కన్నకూతురిగా మారిపోయిన తీరును ఆయన గుర్తు చేసుకున్నారు. తన సక్సెస్ గురించి ఎవరైనా అడిగితే అది కేవలం తన టాలెంట్ వల్లనో, కష్టం వల్లనో వచ్చినది కాదని, అది పూర్తిగా సురేఖ వల్లే సాధ్యమైందని చిరంజీవి స్పష్టం చేశారు. ఇంటి బాధ్యతలన్నింటినీ ఆమె భుజాన వేసుకోవడం వల్లే తాను ఎటువంటి ఆందోళన లేకుండా వృత్తిపై దృష్టి పెట్టగలిగానని, ఏ సంక్షోభంలోనైనా తమను కలిపి ఉంచే బలం ఆమె అని ఆయన ఎమోషనల్ అయ్యారు. 'నేను ఈ రోజు ఇలా ఉన్నానంటే దానికి కారణం నువ్వే' అంటూ తన మనసులోని మాటను హృద్యంగా పంచుకున్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మెగా అభిమానులు, సినీ ప్రముఖులు సురేఖ కొణిదెల గారికి పెద్ద ఎత్తున పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## అక్కినేని ప్రేమాభిషేకానికి 45 ఏళ్లు




అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే ఐకానిక్ సినిమా 'ప్రేమాభిషేకం'. అప్పట్లో ఇది సిల్వర్ జూబ్లీ జరుపుకుంది. దేవదాసు తరవాత మళ్లీ అంతటి సినిమాగా ప్రాచుర్యం పొందింది. ఈచిత్రం విడుదలై 45 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ప్రత్యేక వీడియోను పంచుకుంది. లక్షల మంది హృదయాల్లో ఏఎన్నార్ ఎప్పటికీ జీవించే ఉంటారని పేర్కొంది. ఆ కాలంలో కుర్రకారును ఒక ఊపు ఊపేసిన చిత్రం ఇది. ఇక పటాల విషయానికి వస్తే అన్నీ ఆణిముత్యాలే అని చెప్పవచ్చు. అప్పటి యువత నా కళ్లు చెబుతున్నాయి నిను ప్రేమించానని అనే పాటతో కాలేజీలలో తోటి విద్యార్థినులను ఆటపట్టిస్తూ ఎంజాయ్ చేసిన రోజులవి. అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ అక్కినేని వారి ప్రేమాభిషేకం అజరాఅమరమే..!

## ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల సంచలనం సృష్టిస్తున్నట్రైలర్




2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.

## అల్లు, అట్లీల మూవీ రికార్డు

అల్లు, అట్లీల మూవీ రికార్డు అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ ్రా ్య య ి ం ్ ృ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది. ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.